# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




నేవీ ఉద్యోగాల పేరుతో వల.. మంత్రి లోకేష్ సీరియస్

2


విజయవాడ | సంపుటి:13 | సంచిక:194 | శనివారం | డిసెంబర్ 07, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana








# భవనిపురమా.. మజాకా నా..!







-పురపాలక లో పరమాన్నం
-అక్రమ నిర్మాణాలపై అడ్డు కట్టే లేదు..
-అవినీతి అధికారులకు అగ్రతాంబులం
-అందుకే అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నా అడిగేవారు లేరు
-అడ్డంగా దోచుకుంటున్నా ఆపే వారు లేరు..
-అండగా ఉండేది అక్కడి కార్పొరేటరే
-అంతా లోపాభూయిష్టం..అంతిమంగా అన్యాయం..
-కార్పొరేషన్ కు గండికొట్టేందుకు భాయి భాయి..
-నాడు గంధం ప్రసాద్...నేడు అవినీతిలో రోజుకో మలుపు...
-ఆ కార్పొరేటర్ గుప్పిట్లో సిటీ ప్లానర్ ఉన్నాడట ..
-భవానిపురం మార్బుల్స్ నిర్మాణాల చిత్రాలు చూడతరమా..
-తాయిలాలు ఇస్తే తప్పులు ప్రోత్సహిస్తారా..
-భవానిపురం డివిజన్ నిర్మాణాలు భలే భలే..
-ఉన్నది కూటమి.. కొల్లగొట్టేది వైసీపీ..
నిర్మాణాలన్నీ తూచ్..
-ధ్యానచంద్ర ధ్యానకూడా మార్చారా..
-ఈ అవినీతి కంపు కడిగేదెవరు..
-కూటమి ఎమ్మెల్యే ఉన్న కుట్రలు అపలేరా..
-ఆయనకు కూడా కట్టలు ముట్టచెప్పారని కబుర్లా..
-కీ రోల్ తిప్పుతున్న కార్పొరేటర్ ..
-సుజనా గారు సూక్ష్మంగా చూడరా...ఈ చెండాలాన్ని...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

ధనమే అన్నిటికీ మూలం. అయితే ఆ ధనం సంపాదించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి.కష్టపడి శ్రమించి ధనం కూడబెట్టుకోవడం అనేది అన్నిటికంటే ఉత్తమైన మార్గం. ప్రస్తుతం ఈ ఆధునిక సమాజంలో అహైకిక శుఖాలకు అలవాటు పడిన వ్యక్తులు అనతి కాలంలో నే అత్యంత ధనికులు గా చెలామణి అవ్వడానికి అక్రమ మార్గాలు ఎంచుకుంటున్నారు. ఇందులో ఈ అక్రమ మార్గానికి కూడా ఒక సర్టిఫికేట్ తో కూడిన హోదా తీసుకుంటున్నారు. అందుకే ఈ సమాజం ఇలా తయారవుతుందని భావించాలి. ముఖ్యంగా రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తప్పులున్న చోట తప్పులు లేనట్లు తమ జేబులు నింపుకుంటున్నారు.ఇలాంటి దుస్థితి బెజవాడ కార్పొరేషన్ లో భవానిపురం సర్కిల్ పరిధిలో అధికంగా చోటు చేసుకుంది.గడిచిన ఎన్నికల్లో ఫ్యాన్ హవ్వా కొనసాగి కనీసం రాజకీయ పరిజ్ఞానాన్ని లేని కేవలం ఆర్ధిక ప్రయోజనం కోసం అడ్డంగా సంపాదించుకోవడా నికి అలవాటు పడ్డ కొంతమంది ని కార్పొరేటర్ల్ గా ఎన్నుకోవడం జరిగింది.

వీరికి అండగా నాటి మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ అండదండలు పుష్కలంగా ఉండేవి.ఇంకే ముంది నిర్మాణం చేపట్టాలంటే నిధులు సమకూర్చుకునే పరిస్థితి దాపు రించింది భవానిపురం ఏరియా వార్డుల్లో. ఇక్కడ నిధులు నిర్మాణానికి సంబంధించి ఇసుక ఇటుక సిమెంట్ నిర్మాణ దారులు కు కాదండోయ్.నిర్మాణం చేపట్టాలంటే నిబంధనలు సడలింపు ,ప్రభుత్వ అనుమతి తీసుకునేది ఒకటి కట్టెది ఒకటి ఇలా తప్పులు చేసిబా బైటికి కన పడకుండా ఉండటం కోసం.నిర్మాణం బట్టి కనీసం రెండు లక్షల రూపాయలు అక్షరాల ఏరియా కార్పోరేటర్ కు ఇచ్చుకోవాలి.

మిగతా 2లో





## టెక్నాలజీ - ఇన్నోవేషన్‌పైనే ఫోకస్

-అవే అభివృద్ధికి ప్రధాన వనరులు
-నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యం
-డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం :-

అత్యాధునిక సాంకేతికత – ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం.. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు. ఇంకా ఏమన్నారంటే... 1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం.

మిగతా 2లో



## సంగీతానికి ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి ఉంది

-భారత దేశాన్ని ప్రపంచ సాంస్కృతిక పర్యాటకానికి కేంద్రంగా మారుస్తాం
-సంగీతానికి ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షించే శక్తి
-మ్యూజిక్ టూరిజం కోసం ఒక మార్గదర్శక టెంప్లేట్ రూపకల్పన
-భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను అందించాలి
-కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంతో తెలుగు సంస్కృతికి పునః వైభవం
-భారతదేశ సాంస్కృతిక గొప్పతనానికి వేదిక కృష్ణవేణి సంగీత నీరాజనం
-కేంద్ర పెట్రోలియం,సహజ వాయువులు,పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి

2

## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ



2



## ఎపికి పవన్ నాయకత్వం

పవన్ క్రేజ్ దేశం మొత్తం వ్యాపించింది..ట్విట్ చేసిన వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నేషనల్ పాప్యులారిటీ, వయస్సు రీత్యా రాష్ట్రాన్ని నాయకత్వం వహించే సామర్థ్యం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఉందని వైసీపీ సీనియర్ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఏపీలోని ఎన్‌డీఏ పార్టీల నాయకుల్లో అత్యంత ఆదర్శవంతమైన వ్యక్తి జనసేన అధినేత పవన్ అని ఆయన ప్రశంసించారు.. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు. యువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు 75 ఏళ్ల వృద్ధుడైన చంద్రబాబు నాయకత్వం వహించలేరని దెప్పి పొడిచారు.

## కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా... వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా వ్యవహారంలో విచారణ నిమిత్తం ఏపీ ప్రభుత్వం ఆరుగురితో సిట్ ను ఏర్పాటు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ ఈ సిట్ కు నాయకత్వం వహిస్తారు. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు గోవిందరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, బాలసుందర్ రావు నియమితులయ్యారు. బియ్యం అక్రమ రవాణాపై 13 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి.

విచారణ జరిపి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిట్ ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో సిట్ కు ప్రభుత్వం పలు అధికారాలను కల్పించింది. తనిఖీలు, జప్తులు, అరెస్ట్ చేసేందుకు అధికారాలు కల్పించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి.జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ (NDRF) తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ (SDRF)ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# భవనిపురమా.. మజాకా నా..!

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ ఇంకో బంఫర్ ఆఫర్ ఉంది.ఒక కార్పొరేటర్ అయితే కార్పొరేషన్ అనుమతులు కూడా ఇప్పిస్తాడు.. అనుమతుల్లో తేడా ఉన్నా ఆ విషయం బైటికి రాకుండా అటు అధికారులకు ఇటు ఇతరులకు ఆమ్యామ్యా లు ఇచ్చేస్తారు.ఈ సంస్కృతి అనాదిగా ఉన్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మరింత దారుణ పరిస్థితి కి చేరుకుందని చెప్పాలిఈ పరిస్థితి చివరికి ఎలా దాపురించదంటే టిపిఓ గంధం ప్రసాద్ అనే అధికారికి జీతం లేదు.విశాఖ, విజయవాడ కార్పొరేషన్లలో ఆయన వెలగ బెట్టిన ఉద్యోగానికి విజిలెన్స్ విచారణ చేసి ఈ అధికారి చాలా మంచిగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించాడని నోటీసులు ఇస్తే అందుకు వివరణ ఇచ్చిన తాయిలాలు ఇచ్చిన సంతృప్తి చెందని అధికారులు జీతం ఆపేశారు.వైసీపీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదాసీనత మంచితనం ఎరగా చేసుకుని స్థానిక కార్పొరేటర్ లు మద్దతుతో విశాఖ నుండి బెజవాడ కు బదిలీ అయ్యాడు. ఈ బదిలీతో పాటు ఏ అధికారికి కూడా ఎల్పీసీ ఇస్తారు.ఆయితే ఈ గడుసరి గందం ప్రసాద్ కు ఆ లెటర్ ఇవ్వలేదు.అయిన వడ్డించే వాడు మన వాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న అన్నీ వస్తాయి అన్న చందానా బెజవాడ లో రావడం వస్తూనే రెడ్ కార్పెట్ వేశారు ఇక్కడి కొంతమంది అవినీతి అధికారులు, నీతి లేని కార్పొరేటర్ లు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్పీసీ లేకుంటే జీతం ఇవ్వరు.జీతం లేని అధికారికి ఉద్యోగ బాధ్యతలలో లుప్లైన్ లాంటివి అప్పగిస్తారు. ఇక్కడ అలా జరగలేదే ఈ బెజవాడ కార్పొరేసన్ లో ఏ టీపీఓ కు ఇవ్వని వార్డులు ఈ గడుసరి గంధం కే అధిక వార్డులు కేటాయించడం జరిగింది. ఇంకేముంది అనుకున్నట్లు ఇక్కడి కాసుల కోసం కట్టడాలు కు అనేక అడ్డంకులు సృష్టిస్తోన్న కార్పొరేటర్ లకు వరమై నిలిచాడు. ఇంకేముంది నీకిది నాకిది అంటూ ఏ కట్టడం కట్టాలన్నా కాసులిచ్చుకో కట్టడాలు కట్టుకో అన్న కొత్త సూక్తిని అజెండా గా పెట్టుకుని భారీగా దోచుకున్నారు. ఇలాంటి అవినీతి అధికారులు, నీతి లేని నేతల వల్ల బుడమేరు బెజవాడ ను ముంచెత్తి అన్నామో రామచంద్ర అంటూ అలమటించె స్థితికి కారణమయ్యారు.కొంతమంది నీతిలేని వారి వల్ల వరద నీటిలో కొట్టు మిట్టాడి పోయారు.ఈ రోజు దాదాపు మూడువేలకు పైగా ఆక్రమిత మిర్మాణాలు వందల ఎకరాల లో ప్రక్షాళన చేయాల్సి వస్తుంది.హైదరాబాద్ లో హైడ్రాపేరుతో కూల్చివేతలు చేస్తున్నారు. ఇక్కడ హైడ్రామా మధ్య అక్రమ నిర్మాణాలు నిర్మాణం చేస్తున్నారు. ఒక నిర్మాణ దారుడు ఒక కార్పొరేటర్ కాసుల కక్కర్తి భరించలేక ఆత్మహత్య చేసుకోబోయిన సంఘటన కూడా గతం లో జరిగినట్లు అప్పట్లో వార్తలు బైటికి రాగ మహా తెలివైన కార్పొరేటర్ కాసులిచ్చి కామ్ చెసినట్లు తెలిసింది.

అసలు రిటైర్మెంట్ అయిన టిపిఓ సచివాలయం సెక్రటరికి కూడా తెలియకుండా కొన్ని అనుమతులు ఇచ్చినట్లు దాని ఫలితంగా ఇప్పుడు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.భవాని పురం ఐరన్ యార్డ్ 43 వ డివిజన్లో చోటు చేసుకున్న అక్రమ నిర్మాణాలు చూస్తే గత టిపిఓ గంధం ప్రసాద్ అవినీతి అట్టే బహిర్గతం అవుతుంది. ఇవన్నీ సిటీ ప్లానర్ కు ఆ ఏరియా కార్పొరేటర్ లకు తెలియకుండా జరిగాయా అంటే సమాధానం అంతుచిక్కని ప్రశ్నగా ఉంది. అయితే ఈ అవినీతి గంధం ప్రసాద్ మున్సిపల్ శాఖ లో ఉన్న ఓ ఉన్నతాధికారికి అన్ని రకాలుగా చెల్లించుకోవడం తోనే ఆ అండ దండ ఇక్కడ కార్పొరేటల దండుగా నిలబడటం తో దండిగా సంపాయించుకుని గొప్పగా సన్మానించుకుని వెళ్లడం జరిగింది.కొత్తగా వచ్చిన అధికారి కొత్త నిర్మాణాలను పాత ఖాతాలో వేసి కొత్త సీసాలో పాత సారా అన్నట్లు చల్లగా జారుకుంటూ అక్కడి కార్పొరేటర్ కబంధ హస్తాల్లో ఉండిపోయాడన్న వినికిడి వస్తుంది.అయితే ఇక్కడ కోట్లకు పడగలెత్తి ప్రభుత్వం లో ఉన్న వేసులుబాటు తో దర్జాగా దర్గాభూముల్లో దండిగా నిర్మాణాలు చేపడుతూనే ఉన్నా కట్టడి చేయాల్సిన అధికారులు చేష్టలుడిగి ఉన్నారని చెప్పాలి.అయితే ఓ ప్రముఖ దినపత్రికలో కథనం రాగానే కంటితుడువు చర్యగా కొన్ని రేకులు తొలగించి కొన్ని ఇటుకలు తొలగించి అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపామని మూటల కోసం వాటాలపై వాడి వేడి గా చర్చ జరుపుతున్నట్లు తెలుస్తుంది.మరో నయీయ్ గ్యాంగ్ లా టైల్స్ బాయ్ అయ్యాడా...?దర్గా. భూముల్లోదర్జాగా నిర్మాణాలు చేపట్టడం చేపట్టిన నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల విషయాలు చూడుకోడానికి ఇక్కడ టైల్స్ బాయ్ గ్యాంగ్ ఉందని వినికిడి. ఈ టైల్స్ బాయ్ గ్యాంగ్ కు అడ్డాగా ఆ కిరికిరి కార్పొరేటర్ పేరులోనే కోట్లు ఉన్న ఆయన ఉంటూ ఆ డివిజన్ లో జరిగే అక్రమ నిర్మాణాలకు ఆయనే అందరికి ఆమ్యామ్య ఇస్తూ అన్ని చూసుకోవడం ఒకటి.ఈ టైల్స్ బాయ్ కి ఈ కిరికిరి కార్పొరేటర్ కు అక్కడి నిర్మాణ దారులు దర్గా భూములు అయితే టైల్స్ బాయ్ తో కలిసి, ఇతర నిర్మాణాలు అయితే ఈ కార్పొరేటర్ కబంధ హస్తాల్లో కట్టాల్సిందే నని అక్కడ తీర్మానం ఉన్నట్లు అక్కడి వారు వాపోతున్నారు.కూటమి ఎమ్మెల్యే ఉన్నా ఆగని కుట్రలు...ఎదయితే భవాని పురం పురపాలక సర్కిల్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమ నిర్మాణ వ్యవహారం అన్ని పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే.అయితే ప్రస్తుతం సీనియర్ నాయకులు విజ్ఞులైన కూటమి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఉన్నా ఆయనకు కూడా వాటాలు ఇచ్చామని వాగుతూ వైసీపీ కార్పొరేటర్ అయినా కూటమిలో పట్టు ఉందంటూ అక్రమ కట్టడాలకు ఇంకా ఆజ్యం పోస్తూ అప్పనంగా దోచుకుంటున్నట్లు అనేక ఊహాగానాలు వస్తున్న శాసనసభ్యులు సూక్ష్మంగా ఎందుకు పరిశీలన చేయలేక పోతున్నారో అర్థం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు అక్కడి కూటమి నేతలు.కమిషనర్ ధ్యాసనే మార్చారా..పురపాలక ప్రక్షాళన కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు యువ ఐఏఎస్ ధ్యానచంద్రని బెజవాడ పురపాలక కమిషనర్ గా నియమించారు. అయితే ఆయన అనేక విషయాల పై ద్యాస పెడుతున్నా ఈ అక్రమ నిర్మాణాలపై ఆయన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.అసలు వీటన్నింటికి మూల కారణమైన ప్లానింగ్ డిపార్ట్మెంట్ పూర్తిగా పక్కా ప్రణాళికలతో పక్క దోవ పట్టించే పనిలో ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో పురపాలక శాఖలో అవినీతి తిమింగళాలు హాయిగా అక్రమ సంపాదన లో అరితేరి పోతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాల పై పురపాలక శాఖ కమిషనర్ పూర్తిస్తాయి పర్యవేక్షణ చేస్తారా లేదా అన్నది చూడాలి.

## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ

**-కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామన్న నారాయణ**

**-పార్కులను దాతలు దత్తత తీసుకోవాలని విన్నపం**

**-జగన్ అరాచక పాలన చేశారని మండిపాటు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పార్కులు, సెంట్రల్ డివైడర్లను అందంగా ముస్తాబు చేస్తామని తెలిపారు. కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన దాతల సహకారాన్ని కూడా తీసుకుంటా మని... దాతలు పార్కులను దత్తత తీసుకోవాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఐదేళ్ల పాటు జగన్ అరాచక పాలన చేశారని, నియంతలా పాలించారని... జగన్ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని నారాయణ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## అంబేద్కర్ సేవలు అభినందనీయం

ప్రజాభూమి పలాస:



డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవ త్సరం డిసెంబరు 6న "మహాపరినిర్వాణ దినం"గా జరుపుకుంటారని ఏపీ ట్రేడ్ .ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడిగా ఆయన చేసిన అమూల్యమైన సేవలను ఈ రోజు స్మరించుకుంటారని,అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వానికి, న్యాయానికి ఆయన చూపిన మార్గం కోట్లాదిమందికి ప్రేరణగా నిలుస్తుంద న్నారు. ఈ సంద ర్భంగా దేశమంతటా ఆయన స్మృతిని గౌరవిస్తూ ప్రార్థనలు, సమావేశాలు, అనేక కార్యక్రమాలు నిర్వహించి ఆయన సత్యాలు, సందేశాలు మనసులో నింపుకుంటారనిఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్వజ్జబాబు రావు అన్నారు.

## నేవీ ఉద్యోగాల పేరుతో వల.. మంత్రి లోకేష్ సీరియస్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఇండియన్ ఆర్మీకి కాలింగ్ సంస్థ వ్యవహారంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు బసవ రమణ ఉచితంగా ఆర్మీ శిక్షణ ఇప్పిస్తానని అభ్యర్థులను చిత్రహింసలకు గురిచేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల బలహీనతతో ఆడుతున్న బసవ రమణపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.ఇండియన్ ఆర్మీ, నేవీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని విద్యార్థులకు ఆశ చూపించి అభ్యర్థుల నుంచి కంపెనీ వ్యవస్థాపకుడు బసవ రమణ రూ.5 లక్షలు నుంచి రూ.10 లక్షల వరకూ వసూలు చేశారని నారా లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. తీరా ఉద్యోగాలు ఎప్పుడు ఇప్పిస్తారని అడిగిన విద్యార్థులను, యువతను కొడుతున్నారంటూ ఓ వీడియో కూడా షేర్ చేశారు.ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలంటూ నారా లోకేష్‌ను కోరారు. ఈ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవహారంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. కారణాలు ఏవైనా కానీ.. ఇలాంటి చర్యలు సరికాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ వ్యవహారం మీద సరైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పోలీసులు, శ్రీకాకుళం జిల్లా పోలీసులను ఆదేశించారు.

## టెక్నాలజీ - ఇన్నోవేషన్‌పైనే ఫోకస్

మొదటిపేజీ తరువాయి

నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను. అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం లాంటిది.నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు.ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం.రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం. భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం. ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు.మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గ ంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు.ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతా వరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు. తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచుకారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు.ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం. గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దుతున్నాం.P4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. దేశానికి జనాభానే ఒక ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అం దరూ ఆలోచన చేయాలి.కొరియా, జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువత లేక పెరుగు తున్న వృద్ధుల సంఖ్యతో ఆ దేశాలు కలవరపడుతున్నాయి. భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధి కులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నా రు. రానున్న రోజుల్లోనూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి. జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారతదేశం ప్రపంచా నికే సేవా కేంద్రంగా మారుతుంది.అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సా హ కాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ లో ఉపాధిని సృష్టించడానికి కో-వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం.స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపట్టి స్కిల్స్ లేని వారికి శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు చూపిస్తాం. విద్యుత్ రంగంలో 1998లోనే సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలు తెస్తున్నాము. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చు. గృహ అవసరాలకు పోను మిగిలింది గ్రిడ్ కు విక్రయించవచ్చు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌లో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి NTPC- APGENCO మధ్య ఒప్పందం జరిగింది. ప్రస్తుతం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

## సంగీతానికి ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి ఉంది

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

కర్ణాటక సంగీతంలో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను, తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి గల గాఢ అనుబంధాన్ని చాటిచెప్పే ఉత్సవం కృష్ణవేణి సంగీత నీరాజనం అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం చేపట్టిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ముందుగా అందరికీ నమస్కారం అని తెలుగులో చెప్పారు.. అనంతరం కృష్ణవేణి సంగీత నీరాజనం 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మీ అందరితో కలిసి పాల్గొనడంగర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జీవం పోయడంలో కృషి చేసిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ లు, రాష్ట్ర టూరిజం శాఖ అంతేకాకుండా ఎంతో అంకిత భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు నా హృదయ పూర్వక అభినందనలు అన్నారు..కొన్ని వారాల క్రితం, కర్ణాటక సంగీతంలో మైసూరు సంగీత సుగంధ ఉత్సవంలో భాగమయ్యే అవకాశం నాకు లభించింది. ఈరోజు ఇక్కడ కృష్ణవేణి సంగీత నీరాజనంలో, కర్నాటక సంగీతానికి తెలుగు భాష మరియు సాహిత్యం మరియు అన్నమాచార్య, రామదాసు, త్యాగరాజు, మరెన్నో గొప్ప స్వరకర్తల పై మేము మా దృష్టిని మరల్చామన్నారు.కేరళ లోని ట్రావెన్‌కోర్ రాయల్టీ యొక్క అమూల్యమైన సహకారం, ప్రత్యేకించి స్వాతి తిరునాల్, కొన్ని అత్యంత అద్భుతమైన కర్నాటక కృతు లను స్వరపరిచారు. ఇది కేరళలో ఇలాంటి పండుగకు ఇతివృత్తం కావచ్చునన్నారు. ఇటువంటి సంఘటనలు ఈ సంప్రదాయాలకు నివాళులర్పించడం మాత్రమే కాకుండా, ప్రాంతాల అంతటా మన సాంస్కృతిక వారసత్వం యొక్క పరస్పర అనుసంధానంపై మరింతగా పెంచుతాయన్నారు.కర్ణాటక సంగీత సౌందర్యాన్ని శ్రీకాకుళం, అహోబిలం, మంగళగిరి, రాజమండ్రి మరియు తిరుపతి వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఆధ్యాత్మిక మరియు వారసత్వ ప్రదేశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలనే నిర్ణయాన్ని నేను ఎంతో అభినందిస్తున్నానన్నారు. అలా చేయ డం ద్వారా, ఈ పండుగ యొక్క సారాంశం కేవలం పట్టణ కేంద్రాలలోనే కాకుండా చిన్న పట్టణాలలో కూడా అనుభూతి చెందుతుందని నిర్వాహకులు నిర్ధారిస్తారు, సంగీతం, వారసత్వం మరియు స్థానిక సంఘాల మధ్య లోతైన సంబంధాన్ని పెంపొందించారన్నారు. ఆధ్యాత్మికత మరియు చరిత్రతో నిండిన ఈ వేదికలు, కర్ణాటక సంగీతం యొక్క దైవిక కళకు సరైన నేపథ్యాన్ని అందించామన్నారు. ఇటువంటి కార్యక్ర మాలు మన దేశం యొక్క సాంస్కృతిక ప్రాధాన్యతను సంరక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో సహాయపడతాయన్నారు..ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం, దేశం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి పట్ల విస్తృతమైన ఉత్సాహాన్ని పేర్కొంటూ, అంతర్జాతీయ పర్యటనల నుండి తన పరిశీలనలను ప్రధాని మోదీ పంచుకున్నారన్నారు. భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది! నేను ఎక్కడికి వెళ్లినా, మన చరిత్ర మరియు సంస్కృతి పట్ల నాకు అపారమైన ఉత్సాహం కనిపిస్తుందన్నారు. ఇది చాలా సంతోషకరమైనదని ఆయన వ్యాఖ్యానించారన్నారు. ఈ ప్రపంచ ప్రశంస తన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు.భారతదేశం యొక్క సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక సంపదలను రక్షించడం మరియు ప్రోత్సహించడం ద్వారా, దేశీయంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా భారతీయ చరిత్ర మరియు సంస్కృతిపై అవగాహనను సుసంపన్నం చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క కార్యక్రమాలు ఎంతో తోడ్పా టును అందిస్తున్న దన్నారు. కర్నాటక సంగీతం మరియు తెలుగు సంప్రదాయాల పట్ల ఆమెకున్న గాఢమైన ప్రశంసలు కృష్ణవేణి సంగీత నీరాజనం భావనను ప్రేరేపించాయి.ఈ ఉత్సవాలను నిర్వహించడం ద్వారా, పర్యాటక మంత్రిత్వ శాఖ "మ్యూజిక్ టూరిజం" కోసం ఒక మార్గదర్శక టెంప్లేట్‌ను రూపొందిస్తోందన్నారు. సంగీతానికి ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షించే శక్తి ఉంది మరియు ఈ పండుగలు మన దేశాన్ని సాంస్కృతిక పర్యాటకానికి ప్రపంచ కేంద్రంగా ఉంచుతాయన్నారు. అవి మన గొప్ప సంగీత సంప్రదాయాలకు మరియు విస్తృత ప్రేక్షకులకు మధ్య వారధిగా పనిచేస్తాయన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సంగీతం, సంస్కృతి, పర్యాటకం, ఆధ్యాత్మిక సంపదను ప్రదర్శించడం ద్వారా "సంగీత పర్యాటకాన్ని" ప్రోత్సహిస్తోన్న మహత్తర కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు.. కర్ణాటక సంగీతం, సాంప్రదాయ హస్తకళలు, వంటకాల వారసత్వానికి గొప్ప వేదికగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిలుస్తుందన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం గొప్ప కార్యక్రమమే కాకుండా అద్భుతమైన పద ప్రయోగం అని అభివర్ణించారు.. హిందూస్థాని, కర్ణాటక సంగీతాల మేళవింపే కృష్ణవేణి సంగీత నీరాజనం అని పేర్కొన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం ద్వారా సంగీత ప్రపంచానికి పునరంకితం అవుదామన్నారు.ఇప్పటికే కృష్ణవేణి సంగీత నీరాజనం ప్రారంభోత్సవ కార్యక్రమాలు శ్రీకాకుళం అరసవిల్లి దేవాలయంలో, రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో, మంగళగిరి, తిరుపతి, అహోబిలం లో జరిగాయన్నారు. రాష్ట్ర కళా సాంస్కృతిక పునర్ వైభవం, చారిత్రక, సంగీత వారసత్వ సంపద, పర్యాటకాన్ని పోషించుకోవాలన్నదేనన్నారు.. ఏ రాష్ట్రంలో కళలు, సంస్కృతి పరిఢవిల్లుతుందో, ఏ రాష్ట్రంలో కళాకారులు సుభిక్షంగా ఉంటారో ఆ రాష్ట్రం పదికాలాలపాటు వైభవంగా వెలుగొందుతుందన్నారు. భరత నాట్యం, కూచిపూడి, హరికథ, తోలుబొమ్మలాట, జమ్ములాట, సత్యాహరిశ్చంద్ర తదితర జానపద కళారూపాలను ప్రేక్షకులు కూడా ఆదరించాలన్నారు. ఆ బాధ్యత ప్రభుత్వానికి కూడా ఉందన్నారు. కళాకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కళలకు పెద్దపీట వేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వయాన కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర కళా, సాంస్కృతిక వైభవానికి పునరుజ్జీవం వస్తుందన్నారు. గడచిన ఐదేళ్ల లో కుంటుపడిన సాంస్కృతిక, కళా రంగాన్ని పునరుజ్జీవింపచేసి నాటక రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు.. రాష్ట్రంలో సాంస్కృతిక పర్యాటకం, ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ పర్యాటకానికి పెద్దపీట వేసి పర్యాటక అభివృద్ధి చేస్తామన్నారు. భారతదేశంలో ఖ్యాతి పొందిన సుప్రసిద్ధ నటులు, ప్రస్తుత కేంద్ర పర్యాటక సహాయ మంత్రి సురేష్ గోపి అని వర్ణించారు.. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆర్థిక సలహాదారు జ్ఞాన భూషణ్ మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు (డిసెంబర్ 6,7,8,తేదీల్లో) కార్యక్రమం జరుగుతుందన్నారు. 3 రోజుల్లో 35 ప్రదర్శనలు, 140 మంది ప్రతిభావంతులైన కళాకారులు, అనుభవజ్ఞులైన మేస్త్రోలతో ప్రదర్శనలు ఉంటాయన్నారు.. నాగ స్వరం, హరికథ, వోకల్ మరియు నామ సంకీర్తన కార్యక్రమాలతో పాటు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భారతదేశ చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాలు ప్రతి ధ్వనిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ రాష్టంలో అయితే కళలు విలసిల్లుతాయో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కళలు, సంస్కృతి దేదీప్యమానంగా వెలుగొందుతాయన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ రాష్ట్ర కళలు, సంగీతం, సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా వివరించి చెప్పిన తేజస్వి సంగీతం గొప్పదనాన్ని చక్కగా వర్ణించారు. మలయాళంలో కేంద్ర మంత్రి సురేష్ గోపి ని పొగడ్తలతో ముంచెత్తారు.. సంగీతం గొప్పతనాన్ని తేజస్వి చెప్పిన తీరుపై సభికుల్లో ఉత్సాహాన్ని నింపింది.. ఆమె ఉపన్యాసంపై కేంద్ర మంత్రి సురేష్ గోపి ప్రశంసలు కురిపించారు.. కార్యక్రమంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, ఎండి కే. ఆమ్రపాలి, కేంద్ర, రాష్ట్ర టూరిజం అధికారులు పాల్గొన్నారు.

3 | శనివారం, డిసెంబర్ 7, 2024 Saturday, December 7, 2024 | ప్రజాభూమి | ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# డా. బీఆర్ అంబేద్కర్ అందరి వాడు: మత్తే బాబి

ప్రజాభూమి దెందులూరు:




దెందులూరు నియోజకవర్గం పెదపాడు గ్రామంలో దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కోటే శామ్యూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి 68వ వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు మత్తే బాబి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జా రవికుమార్,కోశాధికారి డోలా శాంతి, అనంతరం పెదపాడు గ్రామంలో గల బహుజన పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ మరియు ,పేద మహిళకు ఆర్థిక సాయం చేయడం జరిగింది,ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో బహుజనులు సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు,ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు, సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పెదపాడు బహుజన సేన నాయకులు,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# డా. బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో దేశ ప్రగతికి కృషిచేద్దాం

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



డా. బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ దేశాభివృద్ధికి కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డా. బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ పేర్కొన్నారు. భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జిల్లా, రాష్ట్రం, దేశ ప్రగతికి మనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా సీనియర్ జర్నలిస్టు కోటేశ్వర రావు కుమార్తె నిశ్చయ తాంబూలాల మహోత్సవం

ప్రజాభూమి,గుంటూరు



గుంటూరు నగరం సంగడిగుంట సాయి కృష్ణ నగర్ 2వ లైను వాస్తవ్యులు, సీనియర్ జర్నలిస్టు రాచాబత్తుని కోటేశ్వర రావు, శ్రీమతి లక్ష్మీ రాజ్యం దంపతుల జ్యేష్ఠ పుత్రిక చి.ల.సౌ. ఆశాజ్యోతి, నరస రావుపేట మండలం ఇక్కుర్తి గ్రామ వాస్తవ్యులు పండల శివ నాగేశ్వరరావు, శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమారుడు చి. పవన్ ల నిశ్చయ తాంబూలాల వేడుక నగరంలోని అరండల్ పేట 2/2 లో గల వెంకటేష్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం గం. 10.30 ని.లకు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ గవర్నర్ బాడీ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతిరావు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్,పలువురు సీనియర్ జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బంధుమిత్రులు తదితరులు హాజరై చిరంజీవులు ఆశాజ్యోతి, పవన్ లను ఆశీర్వదించారు. కోటేశ్వరరావు, శివ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# ములగపూడి గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సు

ప్రజా భూమి ,నర్సీపట్నం



ములగపూడి గ్రామ టిడిపి ఇంచార్జి పెట్ల వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్ ప్రత్యేక అధికారిణి నాగశిరిష మండల అధ్యక్షులు సాగిన లక్షణరావు మండల టిడిపి అధ్యక్షులు నందిపెల్లి వెంకట రమణ గ్రామ సర్పంచ్ ఎమ్ పి టి సి ..గ్రామ ప్రజలు పాల్గొన్నారు శుక్రవారం నాతవరం మండలంలోని ములగపూడి గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు లాలం వెంకట రమణా రావు మాట్లాడుతూ ప్రజాలనుండి వచ్చిన పిర్యాదులను పరిశీలించి న్యాయపరమైనవి ఉంటే ప్రజలకు న్యాయం చేయాలని కోరారు . గత ప్రభుత్వంలో ఇలా ప్రజలు ఇచ్చిన అర్జీలు బుట్టదాఖలు అయ్యాయని ఇదీ మరలా రిపీట్ కాకూడదని అప్పుడే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సు విజయవంతం అవుతుందని అన్నారు .

# కులాంతర వివాహాలను ప్రోత్సహించిన వాడు అంబేద్కర్

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తి, తాను స్వయంగా శారద కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండో వివాహం చేసుకొని కులాంత ర వివాహాలను ప్రోత్సహించిన గొప్పవ్యక్తి,రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్తవ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు.శుక్రవారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వర్గీయ అంబేద్కర్ 68 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్వయం కృషి, స్వీయ ప్రతిభ కు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,తువ్వపల్లి రాజా రెడ్డి, గుండ్రెడ్డి దీక్షిత్ రెడ్డి,ప్రసాద్ యాదవ్,సాయి కుమార్ తదితరులున్నారు.

# అర్బన్ సీఐ ని కలిసిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం బాధ్యతలు చేపట్టిన అర్బన్ సి.ఐ టి.నరసింహులు ను శుక్రవారం పులివెందుల టిడిపి నాయకులు మిద్దె మురళి, అంబకపల్లె మునయ్య, ఎస్సీ సెల్ నాయకులు రామకృష్ణ, తదితరులు కలిసి దుశ్శాలవాతో సత్కరించి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టా లని ఆయన కోరారు.

# మహిళల భద్రత ప్రభుత్వ లక్ష్యం..

- మహిళల భద్రత అంశంలో సమాజంలో సానుకూల దృక్పథం పెరగాలి.
- మహిళలను గౌరవించడం భారతీయ సంప్రదాయంలో ఒక భాగం

## - రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. మన్మధరావు
## - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:




మనదేశంలో మహిళలను దేవతలుగా ఆరాధించడం తరతరాలుగా వస్తున్న ఒక సత్సంప్రదాయమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు అన్నారు. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం మరియు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బందరు రోడ్డులోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం వద్ద శుక్రవారం మహిళల సమానత్వం 1కె వాక్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న హింసను అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు రాజ్యాంగంలో పొందుపరచిన కఠినమైన చట్టాలను సరైన రీతిలో మహిళలు వినియోగించుకుని చట్టపరమైన హక్కులను పొందాలని కోరారు. ప్రధానంగా చిన్నారులపై జరుగుతున్న హింస విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరు స్పందించాలన్నారు. సమాజంలోని ప్రతి మహిళను కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. భారతీయ శిక్షాస్మృతి స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భారతీయ న్యాయ సంహిత లో మహిళలపై జరుగుతున్న హింసను నివారించేందుకు మరింత కఠినమైన చట్టాలు రూపొందించారన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళల రక్షణ విషయంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడం, పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు ఆయా కళాశాల ప్రాంగణాల్లో మహిళల భద్రతకు, హింసను నివారించేందుకు చట్టపరంగా ఉన్న అవకాశాలను తెలియజేసేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో కట్టుదిట్టమైన భద్రత నిరంతరం కొనసాగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటోందన్నారు. మహిళలు పని చేస్తున్న ప్రాంతాలలో సైతం వారి హక్కులను కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు వివరిస్తూ వారిలో చైతన్యం నింపేందుకు గ్రామీణ ప్రాంతాలలో జిల్లా యంత్రాంగం అవగాహన శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తోందన్నారు. పురుషులతో సమానంగా ఎదుగుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారతీయ మహిళలకు ఉన్న ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో రక్షణ చర్యలు చేపడుతుందన్నారు. అన్ని రంగాలలోనూ మహిళలు ప్రాతినిధ్యం పెరిగేందుకు ప్రభుత్వం ఎన్నో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తోం దన్నారు. మహిళలలో అక్షరాస్యత శాతం పెరిగితే మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. మహిళల భద్రత అనేది కేవలం నినాదంగా కాకుండా ప్రతి ఒక్కరూ ఆచరణలో చేసి చూపాలన్నారు.కార్యక్రమంలో సుంకర రాజేంద్రప్రసాద్, జి.నారాయణరావు, జి.వాణి, కాట్రగడ్డ స్వరూపారాణి, అట్లూరి కుమారి, ఉషారాజ, సుంకర అనీష్, చెన్నుపాటి ఉషారాణి, కావూరి సత్యవతి, అరసవిల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాంతాల నుంచి 24,408 మంది భారతీయులు, విదేశీయులను సురక్షితంగా తరలించాం.

**- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడి.**

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్దాల వల్ల చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరులను మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు. గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీలో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్ లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు.యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని, విదేశాలలో ఉన్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అక్కడ చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతుందని మంత్రి తెలిపారు.గత ఐదేళ్లలో అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల్లో అనవసరమైన ప్రయాణాలను నివారించేందుకు భద్రతా మార్గదర్శకాల మేరకు భారతీయులను హెచ్చరించడానికి, ముఖ్యంగా అస్థిర ప్రాంతాలలో పరిణామాలకు అవసరమైన విధంగా ప్రభుత్వం సలహాలను జారీ చేస్తుందని, విదేశాలలో ఉన్న భారతీయులు ఎప్పటికప్పుడు సంప్రదించడానికి వీలుగా భారతీయ మిషన్లు హెల్ప్ లైన్ నెంబర్లు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# శాస్త్రోక్తంగా బలిఘట్టం సత్యనారాయణ స్వామి దేవాలయం దత్తత స్వీకారం

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు నుండి బాధ్యతలు స్వీకరించిన ఆలయ చైర్మన్ రోహిత్**

ప్రజాభూమి, నర్సీపట్నం



నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయ నిర్వహణ భాధ్యతలను అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం స్వీకరించింది. శుక్రవారం అన్నవరంలో శాస్త్రోక్తంగా జరిగిన దత్తత కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు నుంచి ఆలయ చైర్మన్ రోహిత్ భాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, కుమారులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, రాజేష్, కోడలు దివ్య రాజేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలోస్పీకర్ అయ్యన్న దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ ఈ ఓ త్రినాధ్, బలిగట్టం సత్యనారాయణ ఆలయ ఈఓ దివ్యతేజ ల సమక్షంలో ధత్తతపత్రాలు అప్పాజెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, 1990లో వరదల కారణంగా ఉత్తరవాహనిలో ఉన్న పురాతన బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయం పూర్తిగా ధ్వంసమైందన్నారు. నర్సీపట్నం పెద్దల సూచనలతో ఉత్తరవాహిని సమీపంలో కొత్త ఆలయం నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారని, అప్పట్లో తన అభ్యర్థనతో అన్నవరం దేవస్థానం నిధులతో ఆలయ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.ఆలయ నిర్వహణలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ రోహిత్ కు సమస్యను వివరించామన్నారు. చర్చల తర్వాత వారంరోజుల వ్యవధిలోనే దత్తత తీసుకోవడానికి రోహిత్ అంగీకరించారన్నారు. దత్తత తర్వాత ఆలయంలో మిగిలిన పనులు పూర్తి చేయడంతో పాటు నిర్వహణ భాధ్యతలన్నీ అన్నవరం దేవస్థానం పర్యవేక్షణలో నే కొనసాగనున్నాయన్నారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆదరణ అవసరమని, దత్తత ప్రక్రియ విజయవంతంగా పూర్తయినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆలయానికి మరింత ప్రజాదరణ చేకూర్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇకనుండి ఆలయంలో అర్చకులు, సిబ్బంది, ఇతర నిర్వహణ అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో కొనసాగనుంది. భక్తుల సహకారంతో ఆలయానికి మంచి రోజులు వస్తాయని స్పీకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయం పక్కనే ఏ సి కల్యాణ మండపం తెలుగుదేశం ప్రభుత్వం లో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆ కళ్యాణ మండపం పూర్తి కావాలంటే సుమారు 90 లక్షల రూపాయలు అవసరమని, ఆ కల్యాణమండపం బాధ్యతలు కూడ సత్యన్నారాయణ స్వామి ఆలయ చైర్మన్ కే అప్పగిస్తున్నట్లు తెలిపారుఅదే ప్రాంతంలో కంచి పీఠం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ 28 వార్డుల నుండి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ఇన్చార్జిలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కోగటం బయపురెడ్డి వేముల జడ్పిటిసి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా శుక్రవా రం కోకటం బయపురెడ్డి ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందు లలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలోఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరి వాడు.....కొందరి వాడు కాదు.

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలోస్వర్గీయ అంబేద్కర్ 68 వ వర్ధంతిని వేడుకలను టిడిపి నాయకుడు అంబకపల్లి మునయ్య ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేంపల్లి మండల ఇంచార్జ్ రఘునాథరెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు కొందరివాడు కాదని ఆయన అన్నారు. తాను స్వయంగా శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాం తర వివాహాలను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం లో బ్రహ్మయ్య, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రుక్మిణి కళ్యాణం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం తెల్లవారు జామున కృష్ణునికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు రుక్మిణి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. రుక్మిణి కల్యాణాన్ని తిలకించేందుకు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. రుక్మిణి కళ్యాణ మహోత్సవాన్ని వెలుగోట్టి చంద్రశేఖర్ రెడ్డి, ధర్మపత్ని వెలుగోటి వీర కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వివాహం కాని యువతి, యువకులకు కళ్యాణ కంకణాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు



అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో కొనియాడారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతమైన పాలన చేస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దడా వెంకటరమణ, టిడిపి ఐదో డివిజన్ ఇన్ ఛార్జ్ దొడ్డిగర్ల సుభా మల్లిక్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రసాయన విపత్తు నివారణ పై పోస్టర్ ప్రదర్శన

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో రసాయన విపత్తు నివారణ అంశంపై పోస్టర్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు రసాయన విపత్తుల కారణాలను గురించి వివరించారు. అనంతరం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకురాలు ఎం ఉషారాణి విద్యార్థులు రసాయన విపత్తులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రసాయన విపత్తుల కారణాలు, నివారణ మార్గాలు,రసాయనాలను వినియోగించే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించే పోస్టర్లను బి.ఎస్సీ విద్యార్థులు ప్రదర్శించడంతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు తో పాటు అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ, ఉమ మరియు ఆడమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి,టి.నరసాపురం.



డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని స్థానిక పంచాయతీ లోని రుద్రకోటరాజుగూడెం మరియు టి.నరసాపురం గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వర్ధంతిని జరుపు కున్నారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు, రోగులకు లకు పళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం నకు తహసిల్దార్ సాయిబాబు , ఎస్సై జయ బాబు వైద్యాధికారి ఫణి%శీ%ద్రబాబు ముఖ్య అతిధులుగా పాల్గొని పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారుఈ కార్యక్రమం లో అంబేద్కర్ యూత్ అర్జా సాగర్, అర్జా రాజేష్, గుండె మహారాజు,చిన్నం బుజ్జి, చిన్నం అర్జున్ రావు,వీరరాఘవులు, అజయ్, మహేశ్వరావు, రవి, వినోద్, నాగేంద్ర, జి.నాగార్జున,జితేంద్ర, శివాజీ, సన్నీ,చెక్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాల ను దివ్యాంగులు వినియోగించుకోవాలి మండల విద్య శాఖాధికారి.

ప్రజాభూమి,టి.నరసాపురం.



స్థానిక ఎంపీపీ పాఠశాల లోని భవిత కేంద్రము నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖాధికారులు టి.రామమూర్తి, కళ్యాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు అన్ని రంగాలలో ఎదగాలని ప్రభుత్వం వారి ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని భవిత కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు ప్రత్యేక పిల్లలు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని వారి భవిష్యత్తుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతైనా ఉందని అన్నారు .ఫిజియోథెరపీ సేవలనువినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రత్యేక పిల్లలకు ఆటల పోటీల యందు కొన్ని ప్రత్యేకమైన బహుమతులను కేటాయించడం జరిగింది వాటిని విద్యాశాఖ అధికారులు అందజేశారు అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోసి రావు ,ఐఈఆర్పికే .రాజు, పృథ్వీరాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇ ఎం ఆర్ పాఠశాలలోవైద్య శిబిరం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని విప్పలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నందు విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధురి మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 370 మంది విద్యార్థులు ఉండగా 344 మంది విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు చేసినట్లు చెప్పారు. వారిలో 54 మంది విద్యార్థులకు చర్మవ్యాధులు ఉన్నట్లు గుర్తించామని, మరో నలుగురికి సాధారణ జ్వరాలు కూడా గమనించినట్లు చెప్పారు. అవసరమైన విద్యార్థులకు మందులు అందించినట్లు తెలిపారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి వి. పెద్దిరాజు ఆధ్వర్యంలో పాఠశాలలోని 32 గదులలో ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ పనులు చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మిశ్రా, ఎంపీహెచ్ఈఓ ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు ఆరోగ్య విద్య, దోమల నివారణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని కోట నాగవరం ముప్పనవారిగూడెం ఎస్సీ కాలనీలో మలేరియా పాజిటివ్ రావడం వలన స్ప్రేయింగ్ పనులు చేపట్టినట్లు మలేరియా ఎస్ యు ఓ పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకటలక్ష్మి, సచివాలయం సెక్రటరీ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ వెంకాయమ్మ, హెల్త్ అసిస్టెంట్లు నాగేంద్ర, బాలాజీ రవీంద్రబాబు, కన్నప రాజు, దుర్గాప్రసాద్, ఏఎన్ఎం లు సీతమ్మ గౌరమ్మ,దివ్య, ఆశా వర్కర్స్ పోచమ్మ, రాధా శారద, వరలక్ష్మి, పాల్గొన్నారు.

# నేడే 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

## విద్యార్థుల తల్లితండ్రులకు ప్రత్యేక ఆహ్వానం
## జిల్లావ్యాప్తంగా 1788 పాఠశాలల్లో నిర్వహణకు ఏర్పాట్లు
## విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు



జిల్లాలో నేడు జరగనున్న 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో' లో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో' ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్య లను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యా యులు చర్చించుకోడానికి 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యా అందించ డానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు అంబేద్కర్

## ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,

ప్రజా భూమి ప్రతినిధి,ఏలూరు




ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలవారు ముందుకు తీసుకెళ్ళాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు 3వ డివిజన్ నవాబ్‌పేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానికంగా ఉన్న మదర్ థెరీసా విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత్ ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం నేటికి అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు. స్థానిక గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే చంటి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే చంటి దృష్టికి తీసుకురాగా,, ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఫాస్టర్ విజయ్‌పాల్‌ను ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, జాలా సుమతి, కార్పొరేటర్ బొద్దాని అఖిల, నాయకులు జాలా బాలాజీ, బొద్దాని శ్రీనివాస్, లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# తొలగించిన విద్యుత్ మీటర్లను తిరిగి బిగించిన విధ్యుత్ అధికారులు

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం


ప్రజాభూమి,బుట్టాయగూడెం.



విద్యుత్ బిల్లులు చెల్లించలేదని,విద్యుత్ సరఫరా నిలిపివేసి, తొలగించిన విద్యుత్ మీటర్లను తిరిగి అమర్చినట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ తెలిపారు. బుట్టాయగూడెంలో శుక్రవారం మాల్యాద్రి, ఫ్రాన్సిస్ లు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు జగజ్జీవన్ ఉచిత విద్యుత్తు పథకం ద్వారా 200 యూనిట్స్ లోపు వాడుకుంటున్న లబ్ధిదారులకు 2019 లో గత ప్రభుత్వం 91 జీవో ఇచ్చిందని గుర్తు చేశారు.మండలంలోని రెడ్డి గణపవరంలో విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నాయని, బిల్లు కట్టాలని విద్యుత్ అధికారులు ఎస్సీ ఎస్టీలపై ఒత్తిడి చేసి భయపెట్టి వేలకు వేలు రూపాయల బిల్లులు కట్టించుకున్నారని చెప్పారు. రెడ్డి గణపవరం, కొయ్యలగూడెంలోని కొన్ని గ్రామాలను కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి ప్రత్యక్షంగా పరిశీలన చెయ్యగా కొంతమంది ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులు అధికారుల బెదిరింపులకు భయపడి 15000, 20,000, 40,000 వేల రూపాయల బకాయిలు కట్టారని వివరించారు. కొంత మంది కట్టకపోయేసరికి ఒత్తిడి చేసి మీటర్లు పట్టుకెళ్ళిపోయారని తెలిపారు.ఈ సమస్యపై ప్రజలను చైతన్యపరిచి, స్థానికంగా ఆందోళన చేసి ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర మంత్రి, ఇంధనశాఖ కార్యదర్శిని సమస్య పరిశీలన చేసి, పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. స్థానిక అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులకు తెలపడంతో,వారు స్పందించి విద్యుత్ అధికారులను పట్టికెళ్ళిపోయిన మీటర్లని బిగించమని ఆదేశాలు ఇవ్వడంతో, డిశంబరు నాలుగో తారీఖున విద్యుత్ అధికారులు వచ్చి మీటర్లు అమర్చినట్లు చెప్పారు. విద్యుత్ మీటర్లు తిరిగి బిగించిన వినియోగదారులలో బర్ల ప్రశాంతి, నేమవరపు సీత, కొల్లి విమల,బల్లి రమాదేవి, కొల్లి బుచ్చమ్మ ఇండిబిగింజ లక్ష్మి తదితరులు ఉన్నట్లు ఫ్రాన్సిస్ తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి: నివాళులు అర్పించిన పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని ముప్పినవారి గూడెంలో పోలవరం మాజీ శాసనసభ్యుడు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికిమాజీ ఎమ్మెల్యే బాలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడవటం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దాదాపుగా 100 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, అవికాక చిన్న, పెద్ద అని తేడాలేకుండా కామాంధులు, అత్యాచారాలు చేస్తున్నారని దుయ్యపట్టారు.ఇచ్చిన హామీలు గాలికి ఒదిలేసి యూటర్న్ రాజకీయాలు చేస్తున్నారని, ఈ ప్రభుత్వం ఏర్పడి 6నెలలు కావొస్తున్న ఒక్కటంటే ఒక్క హామీ సక్రమంగా ఇవ్వలేదని విమర్శించారు. చదువుకున్న నిరో ద్యోగులు నిరోద్యోగ భృతి కోసం, బడికి వెళ్ళే చిన్న పిల్లలు అమ్మ ఒడి 15వేల రుపాయల కోసం, ఇంట్లో ఉన్న మహిళలు 18వేల రూపాయల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇవన్నీ అడుగుతారని లడ్డు ప్రసాదం కల్తీ అని, పోర్టులో బియ్యం అని డ్రామాలు ఆడుతున్నారనిఅన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మళ్ళీ వచ్చే ఎన్ని కల్లో ఇంటికి పంపించటం ఖాయం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు క్యాలండేర్ పెట్టి నెలకు ఒక పథకం చొప్పున బటన్ నొక్కి ప్రారంభించే వారమని, అవి బీద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేవని అన్నారు. నాయకులూ, ప్రజా,ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసితుల మహా సదస్సు జయప్రదం చేయండి.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎండి మునీర్


ప్రజాభూమి, వేలేరుపాడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనమైన ఏడు మండలాల నిర్వాసితుల మహాసదస్సుకు అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎండి మునీర్ పిలుపునిచ్చారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునీర్ మాట్లాడుతూ డిసెంబర్ 10న వేలేరుపాడులోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆవరణలో పోలవరం నిర్వాసితుల మహా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఎకరాకు 10 లక్షల రూపాయలు ప్యాకేజీ కోసం ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి నిర్వాసితుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా సదస్సు జరగాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. డిసెంబర్ 10న జరిగే మహాసదస్సులో భవిష్యత్ కార్యచరణ నిర్ణయాలు జరుగుతాయన్నారు. ఆ మహా సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, అల్లూరి జిల్లా కార్యదర్శి మొటికి సత్యనారాయణ తదితర సిపిఐ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఆ సదస్సుకి వేలాదిగా నిర్వాసితులు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మడివి కామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో అభివృద్ధిపనులు.

ప్రజాభూమి,వేలేరుపాడు.


రక్షణ లేని పాఠశాల ఆవరణ

మండలంలోని పాత పుచిరల పాఠశాలలో పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థులు,ఉద్యోగస్తులు,గ్రామస్తులు విరాళాలతో పాఠశాల చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పోట్ల మోహన్,వైస్ చైర్మన్ బంధం వెంకట రమణ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన పశువులు సైతం రాత్రి సమయంలో అక్కడే ఉంటడం వలన పరిశుభ్రత లోపించిందని తెలిపారు. అంతే కాకుండా పాఠశాలలో విద్యార్థులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. ప్రస్తు తం ఉన్న స్కూల్ కమిటీ సభ్యులు అందరు కలిసి గ్రామంలో ఉన్న అందరితో చర్చించి కంచె నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేశారని అన్నారు. దీని వలన పాఠశాల ఆవరణం చుట్టూ సిమెంట్ పోల్స్, ఇనుప కంచెను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దీనికి సహరించిన ఉపాధ్యాయురాలు సుస్మితకు, గ్రామస్తులకు గ్రామంలో ఉద్యోగస్తులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా స్కూలు ప్రగతి పథంలో ముందుకు నడిపే విధంగా సహకరిస్తామని అన్నారు.


కంచె నిర్మాణం అనంతరం పాఠశాల

# అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ స్థాపన నకు కూటమి కృషి

## టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

ప్రజా భూమి తుని

నేటి తరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరోసభ్యుడు,శాసన మండలిలో సభాపక్షనేత యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు.ఇవాళ తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యనమల రామకృష్ణుడు దళిత నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ అంబే



ద్కర్ పేదిరికంలోనే పుట్టినప్పటికీ విద్యాసంపన్నుడయి ప్రపంచం మెచ్చిన అపర మేధావిగా పేరుపొందారని రామకృష్ణుడు అన్నారు.అంబేద్కర్ ఏకాగ్రత పట్టుదలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యతోనే పేదిరికం నిర్మూలన అవుతుందని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం నవసమాజ నిర్మాణానికి పాటుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో కొత్తపాకల సర్పంచ్ అంగులూరి సుధాకర్, దళిత నాయకులు కూరపాటి రఘు,బోడపాటి శ్రీను,పెదపాటి గవరయ్య ,బోడపాటి అప్పారావు ,సోమాల ప్రసాద్,పిల్లి బాబ్జీ,బండి చిట్టిబాబు, కూటమి నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు,చింతంనీడి అబ్బాయి,మోతుకూరి వెంకటేష్,, చోడిశెట్టి గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్ దంతులూరి శ్రీనివాసరాజు, కుక్కడపు బాలాజీ, పోలిశెట్టి రామ లింగేశ్వర రావు, చిటికెల శ్రీనివాసరావు, అరిగెల నర్సింహమూర్తి పాల్గొన్నారు



# కొలిమేరులలో 25 టన్నుల అక్రమ బియ్యం పట్టివేత :పద్దూ పత్రం లేని సరుకు సీజ్

ప్రజా భూమి తుని

బియ్యం పంది కొక్కులు రేషన్ బియ్యం అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు.రెండు చేతులా జేబులు నింపుతున్న బియ్యం అక్రమ వ్యాపారాన్ని విడచి పెట్టలేక పోతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ పిడికిలి బిగించినా అబ్బేబ్బే అఃటున్న అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని యధేచ్ఛగా తరలిస్తూ నాలుగు కాసులు వెనకేసుకుంటున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం రేషన్ కార్డు హెూల్డర్లకు పంపిణి చేస్తుంటే అవి ఇళ్ళకు చేరకుండానే కారు చౌకగా తన్నుకుని పోతున్న అక్రమ వ్యాపారులు వాటిని రైస్ మీల్లులకు తరలిస్తున్నారు.ఇలా రైస్ రీసైక్లింగ్ వ్యవహారం సాగిపోతుంది. దీనికి అడ్డు కట్ట వేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.దీంతో



డేగ కన్నేసిన సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు కొనసాగు తున్నాయి. ఇలా ఇవాళ సివిల్ సప్లై అధికారులు కొలిమేరులో నిల్వహించిన దాడుల్లో 25 టన్నుల బియ్యం నిల్వలను పెట్టుకున్నారు .గ్రామ సరిహద్దులో గల కోళ్ళ ఫారంలో దాచిపెట్టిన 50కిలోల బరువు కలిగిన 500 బియ్యం మూటలను గుర్తించారు.ఇవి పీడీఎస్ బియ్యమా కాదా అన్న విషయం నిర్ధారించేందుకు శాంపిల్స్ తీసారు ఎమ్ ఎస్ వో రాజు రూరల్ ఎస్సై కృష్ణమాచారి, రెవిన్యూ తాతారెడ్డి ,వీఆర్వోలు శివరామకృష్ణ, రాంబాబు ఈ దాడుల్లో పాల్గొన్నారు. పద్దూ పత్రం లేని బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు



## మానవత్వం చాటుకుంటున్న వైసీపీ నేత ముదునూరి

ప్రజాభూమి శంఖవరం :

తన అనుకున్న వారు ఆపదలో ఉన్నారు అని తెలిస్తే నిస్వార్థంగా సాయం చేయాలనే సంకల్పంతో ముందుకెళుచున్నారు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళి కృష్ణంరాజు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన జవ్వల శేఖర్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న ముదునూరి శుక్రవారం ఆ కుటుంబాన్ని పలకరించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి తన వంతు సాయంగా 5000 అందజేశారు. అదే గ్రామానికి చెందిన జువ్వల దావిడ్ రాజు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు ఆ కుటుంబాన్ని ముదునూరు పలకరించి తన వంతు ఆర్థిక సహాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ముదునూరి



మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మంచి జరిగిందని, కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి మంచి జరగలేదని, దీనితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నానిపల్లి చంటి, అంబటి గణేష్, దడాల నాగభూషణం, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, తోట భాస్కరరావు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా కలెక్టర్ నియోజకవర్గంలో డాక్టర్ బి..ఆర్ అంబేద్కర్ సేవలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు అన్నారు.స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ పి నాగబాబు మల్లాం సర్పంచ్ దాట్ల సూరిబాబు విరవాడ సర్పంచ్ బోయి నాగేశ్వరరావు చిన్న జగ్గంపేట మాజీ సర్పంచ్ గుల్ల కృష్ణ బీసీ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పూలమాలేసి నివాళులర్పించారు ముఖ్య అతిథి గుబ్బల రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత స్త్రీ విమోచకుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు కూడా ఆయనను గుర్తు చేసుకోవాలని అనేక హక్కులను అందించడం జరిగిందని ఆయన ఆలోచన విధానముతో మనం ముందుకు సాగాలని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కూడా తమ సమయాన్ని జాతి కోసం వినియోగించాలని ఎస్సీ ల వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీలను విభజన చేయడం అన్నది ప్రధానమైతే రిజర్వేషన్ పెట్టేయడం ప్రధానమైన



అంశంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అంసుమని అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలని ప్రతి ఒక్కరు కూడా ఉద్యమాల్లోని సురుగ్గా పాల్గొని అన్నారు.ఈ కార్యక్రమంలో కాల్దారి లచ్చుబాబు ముంజువరపు కృపానందం పులుగు బాబురావు యాగంటి వినోద్, బర్రె రాజు ములకపాటి బుచ్చిరాజు మూరా కన్నారావు దడాల అప్పన్న నక్క వినోద్ కాకర యేసు ధోనం అజయ్ దుర్గాడ సత్తిబాబు గుళ్ళ రాజేష్ దుర్గాడ సింహాచలం దడాల సత్తిబాబు చంటిబాబు గుబ్బల సన్నీ తదితరులు పాల్గొన్నారు



# నేడు విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

గత విద్యాసంవత్సరంలో మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల మార్కులు సాధించిన వార్కి వరుసగా 1500, 1000, 500 ప్రకటించామని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి తెలిపారు. ఆ మాటకు కట్టుబడి మండలంలోని మొత్తం అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు అనగా శనివారం మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించిన విద్యార్థిని, విద్యార్థులను మరింత ప్రోత్సాహించేందుకు ఈ బహుమతులు అందజేస్తున్నట్లు ఎంపిపి గొల్లపల్లి బుజ్జి తెలిపారు. ఈ బహుమతులను ఇప్పటికే ఆయా పాఠశాలలకు అందజేయడం జరిగిందని ఆ పాఠశాలలకు సంబంధించిన హెడ్ మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# దేవాలయాల మధ్య మద్యం దుకాణం

## మద్యం సేవించి వీరంగం చేస్తున్న మందుబాబులు ఇబ్బంది పడుతున్న భక్తులు

ప్రజాభూమి, గొల్లప్రోలు

సనాతన ధర్మ పరిరక్షణకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకోగా స్వయంగా ఆయన నియోజకవర్గంలోనే దేవాలయాల మధ్య మద్యం షాపు ఏర్పాటు కావడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు లోని పాత బస్టాండ్ సమీపంలో మద్యం షాపు ఏర్పాటు చేసి రేయింబవళ్లు నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగిస్తూ ఉండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో దేవాదాయ శాఖకు చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీకృష్ణ ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలు ఉండడంతో నిత్యం వందలాది మంది భక్తులు ఆలయాలను సందర్శించి పూజలు చేస్తుంటారు. మహిళా భక్తులు అయితే మద్యం షాపు ముందు నుండి మందుబాబులను దాటుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. మద్యం షాపు లోనే మరో బెల్ట్ షాపు ఏర్పాటు చేయడంతో రాత్రి పగలు తేడా లేకుండా మద్యం సేవించి మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబుల ఆగడాలతో దేవాలయాలకు వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలినడక వెళ్లే మహిళా భక్తులు అయితే మందుబాబుల చేష్టలతో తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కార్తీకమాసంలో ఒక్కొక్కసారి పరిస్థితిని గమనించి మహిళా భక్తులు దైవదర్శనం చేసుకోకుండానే వెనుతిరిగి వెళ్ళవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. మద్యం షాపు సమీపంలో బస్టాండ్ కూడా ఉండడంతో చీకటి పడిన తర్వాత బస్టాండ్ కు వెళ్లేందుకు, బస్సు దిగిన ప్రయాణికులు పట్టణంలోకి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తోంది. దేవాలయాలకు సమీపంలో మద్యం షాపులు ఏర్పాటు చేయకూడదన్న నిబంధనలు ఉన్నా ఎక్సైజ్ అధికారులు షాపుకు అనుమతి ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంలో షాపుకు అనుమతిని రద్దు చేశారు. అప్పటి టిడిపి ప్రభుత్వం మారిన తర్వాత మరల అదే ప్రాంతంలో మద్యం షాపును ఏర్పాటు చేసి కొనసాగించారు. ఇప్పుడు మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రద్దు చేసిన ప్రాంతంలోనే మరలా షాపును ఏర్పాటు చేసి నిర్వహించడంపై పట్టణవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దేవాలయాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును ఎవరికి ఇబ్బంది లేని ప్రదేశానికి తరలించాలని, బెల్టు షాపులు అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



# వైజాగ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి స్వాగతం పలికిన గిరీష్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తనయుడు గిరీష్ వర్మ వైజాగ్ ఎయిర్పోర్ట్ విచ్చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన గిరీష్ వర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎస్ వి ఎస్ ఎన్ గిరీష్ వర్మ ను భుజం తట్టి ఏంటి విషయాలు అని పిఠాపురం ఎలా ఉంది అని మర్యాదపూర్వకంగా పలకరించారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కకు ఘన నివాళి అర్పించిన అంబేద్కర్ యూత్

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రేఖపల్లి ఎస్సి కాలనీ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మన్యం కవి నూనె రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసారన్నారు. బాల్యంలో అడుగడుగునా అవమానాలను, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప జ్ఞానం ఉన్న వ్యక్తి అని అన్నారు. భారత దేశం 1956 డిసెంబర్ 6 వ తేదిన ఒక గొప్ప రాజనతిజ్ఞుడ్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో చీమల అర్జున్, మాచర్ల రుషి, చీమల భవాణి శంకర్, నూనె రవీంద్ర, చీమల కృష్ణార్జునరావు, వరకా శ్రవణ్, మాచర్ల నరేష్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ సర్జరీ తర్వాత ఇంటికి వచ్చిన టిడిపి నేతను పరామర్శించిన మండల టిడిపి నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన భావి సత్యనారాయణ అని సీనియర్ టిడిపి నేత, ఇటీవల హైదరాబాదులో బైపాస్ సర్జరీ చేయించుకుని తిరిగి ఇంటికి వచ్చిన ఆయనను మండల టిడిపి నాయకులు శుక్రవారం ఆయన నివాసం వద్ద పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని క్రమం తప్పకుండా మందులు వాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని మీకు అన్ని వేదాల మేము తోడుగా ఉంటామని అధైర్య పడద్దని ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, బీరక ప్రకాశరావు, బొర్రా దుర్గారావు, ఐటీడీపీ కన్వీనర్ సిద్ధు, శేఖర్, శంకర్, బీజేపీ నేత రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్నూ లో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి, కాకినాడ రూరల్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 62వ వర్ధంతిని క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్. ఎం కమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "భారతదేశంలోని పేద, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను గౌరవించే ముఖ్యమైన రోజు డిసెంబర్ 6వ తేదీన జరుపుకునే మహాపరినిర్వాన్ దివస్ అన్నారు.ఆయన భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పిగా ప్రసిద్ధి చెందాడు, ఇది పౌరులందరికీ వారి నేపథ్యంతో సంబంధం లేకుండా సమానత్వాన్ని నిర్ధారిస్తుందన్నారు.ఈ రోజున ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని భారతీయ సమాజంలో ఆయన తీసుకువచ్చిన మార్పులను స్మరించుకుంటారన్నారు. మహాపరినిర్వాన్ దివస్ అతని న్యాయం, సమానత్వం మరియు న్యాయమైన విలువలను ప్రతిబింబించే సమయం, ఇది నేటికీ భారతదేశాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పోచయ్య, విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని క్యాంపస్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

# జగ్గంపేట సాయి హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జగ్గంపేట సాయి హాస్పిటల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల్ సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా జగ్గంపేట సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ముంద్రు ఎర్రబాబు మాట్లాడుతూ సాయి హాస్పిటల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ మా అభిమాన నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ తో ఆవిష్కరించామని మా హాస్పిటల్ నందు ఆర్థోపెడిక్ తో పాటు అన్ని వైద్య సదుపాయాలు లభిస్తున్నాయని ఎన్టీఆర్ఆరోగ్య సేవ ద్వారా పేదలకు వైద్యం సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, ముంద్రు ఎర్రబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, వెలిశెట్టి శ్రీను, మండిగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య పనులను కమిషనర్ నాయుడు పర్యవేక్షణ!

ప్రజాభూమి ,రామచంద్రపురం



రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ విఐపిఐ నాయుడు పలు వార్డులలో పారిశుధ్యంపై జరుగుతున్న పనులను పర్యవేక్షించారు ఈ మేరకు శుక్రవారం ఆయన పలుచోట్ల వార్డులలో పర్యటించారు ఈ సందర్భంగా కమిషనర్ నాయుడు మాట్లాడుతూ ఎక్కడ చెత్తను ఆరుబయట వేయరాదని, అలాగే అరుబయట మల,మూత్ర విసర్జన చేయరాదని పలు చోట్ల హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా నాయుడు తెలిపారు.పట్టణ ప్రజలు సహకారంతో రామచంద్రపురం మున్సిపాలిటీని జిఎఫ్సి (గార్బేజ్ ఫ్రీ సిటీ ), ఓడిఎఫ్ (ఓపెన్ డిఫెకేషన్ ఫ్రీ )సిటీ గా తీర్చి దిద్దుతామని, తెలియజేసారు, వార్డులలో శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సీక్రెటరీలు నిత్యం పర్యవేక్షణ చేస్తూ వార్డులను పరిశుభ్రంగా వుండే విధంగా విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి రామచంద్రపురం బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేస్తారని కొనియాడారు .సీనియర్ న్యాయవాది కొండేపూడి భరత కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆయన పనిచేశారని అన్నారు. చీకటి బారిన పడిన వర్గాలకు ఆయన వెలుగు జ్యోతి నింపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి ఎస్ ఎస్ శర్మ , పలివెల సత్యనారాయణ. న్యాయవాదులు ఎన్ వీరభద్రరావు, ఎస్బి ఎస్.కె కుమార్ స్వామి, కె వి వి సత్యనారాయణ ,కే రాహుల్ , వినకోటి చంద్రరావు ,సూరంపూడి గంగాధరం ,సూరంపూడి సత్యనారాయణ, నల్లమిల్లి వీరెడ్డి ,శెట్టి రామ్మూర్తి ,చోడే జాన్ రత్నం, కే .అబ్బురం, పెద్దిరెడ్డి శ్రీనివాసు ,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## గణిత పరిశోధనలు విద్యార్థులు లక్ష్యంగా చేసుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలి!

ప్రజాభూమి, రామచంద్రపురం.



గణిత శాస్త్రం పట్ల అభిరుచిని, పరిశీలించాలనే దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని వాటి అధ్యయనం ద్వారా ఉన్నతశ్రేణి గణిత శాస్త్రవేత్తలుగా ఎదగాలని రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కేవివి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ నుండి సుమారు 50 మంది విద్యార్థులు గణిత పరిశోధనల కోసం రామానుజన్ అకాడమీకి విచ్చేశారు. ఎన్నో గణితంశాలను అధ్యయనం చేశారు నాడు రాను రాను గణిత శాస్త్రం పట్ల తగ్గుతున్న శ్రద్ధకు కారణం విద్యార్థులు నిర్లక్ష్య వైఖరి అని, విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల మార్పు కలగాలన్నారు. మొదట 20 సంవత్సరాలలో మంచి కృషి చేసిన వారు జీవితాంతం సుఖమే జీవితం గడపగలరని ఆర్ట్స్ కాలేజీ ఉపాధ్యాయ బృందం డాక్టర్ డివిఎన్ఎస్ మూర్తి, డాక్టర్ ఎం. ఎస్. లావణ్య, జి . సుధాకర్, ఎన్. వి. మాలతి, వై. విజయలక్ష్మి తదితరులు అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యార్థులు సుమారు 2 గంటలు గణిత శాస్త్ర అంశాలను పరిశీలిస్తూ వాటిని చక్కగా నోట్స్ రూపంలో రాసుకుని వెళ్లారు.

## రఘురామ రైస్ ఇండస్ట్రీస్ నుండి గుడ్లవల్లేరుకు లారీలు!

**అక్కడనుండి జగన్నాథగిరికి ధాన్యం తరలింపు- తహసిల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో నాలుగు లారీలు.**





ప్రజాభూమి ,రామచంద్రపురం.

కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఉత్తర్వులు మేరకు కాజులూరు మండలం జగన్నాథగిరి రఘురామ రైస్ ఇండస్ట్రీ నుండి కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరుకు నాలుగు లారీలను అక్కడ ధాన్యాన్ని తీసుకు వచ్చేందుకు పంపించారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు తహసిల్దార్ ఎల్ శివకుమార్ జగన్నాథగిరిలో గల రఘురామ రైస్ ఇండస్ట్రీస్ అధినేత రుద్రయ్య చౌదరి కలిసి ,జిల్లా కలెక్టర్ షమ్మోహన్ ఉత్తర్వులను తెలియజేయగా దీంతో రుద్రయ్య చౌదరి స్పందించి వెంటనే ఆయన వద్ద గల నాలుగు లారీలను గుడ్లవల్లేరు పంపడకు అంగీకరించడంతో తాసిల్దార్ ఎల్ శివకుమార్ దగ్గరుండి వాటిని గుడ్లవల్లేరుకు పంపించారు.లారీలతోపాటు అమాలీలుని కృష్ణాజిల్లా గుడ్లవల్లేరుకు ఈసంధర్బంగా పంపించారు. తహసిల్దార్ వెంట జగన్నాథగిరి, అయితపూడి, వీఆర్వోలు మాచవరపు ఈశ్వరరావు,కట్టా సత్యనారాయణ, వీఆర్ఏలు బాబ్జి కుమార్, టి.రాజు, తదితరులు ఉన్నారు.

## చెందుర్తిలో పేకాట రాయుళ్ల అరెస్టు

ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై శుక్రవారం పోలీసులు అకస్మాత్తుగా దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం చెందుర్తి శివారు కొండపై రహస్యంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి 42 వేల 100 రూపాయలు స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు నలుగురూ చెందుర్తి గ్రామానికి చెందిన వారేనని వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరపరచనున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## విశ్వశాంతి శ్రీ యాగం లో వారహి ని దర్శించిన కన్నబాబు

ప్రజాభూమి, కాకినాడ రూరల్

కాకినాడ జె ఎన్ టి యు ఎదురుగా వున్న ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ గ్రౌండ్ లో శ్రీ వారాహి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వశాంతి శ్రీయాగ సహిత సుదర్శన నారసింహ యాగములోమాజీ మంత్రి వైఎస్సార్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.శ్రీ వారాహి అమ్మవారికి కోటి పసుపు కొమ్ములతో అర్చన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఇలాంటి యాగాలు చేయడం, అందులో మనం పాల్గొనడం మన అందరి అదృష్టం అన్నారు.

## పేరెంట్స్ కమిటి సమావేశాలను విజయవంతం చేయండి

**- భాగస్వామ్యం అవ్వడం ద్వారా విలువైన సూచనలు సలహాలు ఇవ్వండి**
**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రభుత్వ పాఠశాలలో మరింత మెరుగైన విద్యా బోధనకు పేరెంట్స్ కమిటీ సమావేశాలు వేదికగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన విద్యా బోధనకు, సమర్ధవంతంగా వాటిని చేపట్టడం లో తల్లి తండ్రుల ను భాగస్వామ్యం కావాలని కోరడం జరిగిం దన్నారు. ఈ నేపథ్యం లో డిసెంబరు 7 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటి సమావేశా లను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగు పరిచే నిమిత్తం ఈ మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశా లను ఒక చక్కటి వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేరెంట్స్ కమిటి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అవగాహనతో కూడి ఆహ్లాదకరమైన వాతావరణంలో పేరెంట్స్ మీట్ కు ఏర్పాట్లుఉదయం 9 నుంచి 9.30 గంటలకు తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, అతిథులకు స్వాగత కార్యక్రమం పాల్గొననున్నారు.

ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదుల్లో విద్యార్థులు, తల్లితండ్రులతో సమావేశాలు ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థిపై సంపూర్ణమైన ప్రగతి నివేదిక. తల్లితండ్రులకు రంగోళి, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించలన్నారు.పాఠశాల మైదానంలో సంయుక్త సమావేశం, సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్కూల్ ప్రగతి నివేదిక అంద చేస్తారు సైబర్ క్రైమ్ గురించి ఉపాధ్యాయులు లేదా మహిళా పోలీస్ అవగాహన కార్యక్రమం ఉన్నత స్థానం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు, తమ విజయ గాధలను వివరిస్తారని తెలిపారు.

## రక్తదాతలను స్ఫూర్తిగా తీసుకుని రక్త దాత అవసరాన్ని గుర్తించండి!

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ మూర్తి.**

**రక్తదానం ప్రాణదానంతో సమానం.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.



యువతి యువకులు రక్తదానాన్ని దాతలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగర మూర్తి కోరారు.ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రామచంద్రపురం, కొమరిపాలెం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఉద్యోగులు 20 మంది రక్త దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు.రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగరు మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ ప్రతీ యువతీ యువకుడు బ్యాంకు ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రక్తదాన అవసరాన్ని గుర్తించాలని కోరారు. ఆపద సమయంలో రక్తం అందక ప్రతి 10 మందిలో నలుగురు చనిపోతున్నారు.రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్నవారిని ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమయంలో పెద్ద ఆపరేషన్ సమయం లో బ్రతికించుకోవాలంటే రక్తదాతలు అందుబాటులో లేక ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మూర్తి తెలిపారు. రక్తదానం చేయడం వల్ల బలహీనత వస్తుందని ఏ అధ్యాయనము పేర్కొనలేదని,18 నుండి 60 సంవత్సరములు వయసు ఉన్న ఆరోగ్యవంతులు నిస్సంకోచంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆపరేషన్ మేనేజర్ గవర శ్రీను, బ్రాంచ్ మేనేజర్ అజ్జరపు సంతోష్ కుమార్,అనిల్ కుమార్ శ్రీలక్ష్మి విజయభాస్కర్,ఉలిశెట్టి బాబి,పేపకాయల రాంబాబు,రుద్రాచార్యులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ సునీత, టెక్నీషియన్స్ వాసు,ప్రభాకర్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులచే ట్రాఫిక్ అవగాహన ర్యాలీ!

ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో శ్రీచైతన్యస్కూల్ విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్రపుం ఏఎస్ఐ కే .ఏ. వి. ఎస్. ఆర్ ఆచార్యులు విద్యార్థులను ఉద్దేశించి మాటాˏˏడుతూ ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటించకపోవడంతో పాటు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి మరణిస్తున్నారని అటువంటి ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తూ విద్యార్థులు నిర్వహిస్తున్నట ˏవంటి ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమైన విషయమని అన్నారు.అదేవిధంగా మహిళల సంరక్షణ అనే విషయంపై ఆయన ఈ సందర్భంగా ప్రసంగించారు .సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న దాడులకు ఏవిధంగా నివారణ చర్యలు తీసుకోవాలి ,ఎటువంటి జాగ్రత్తలు స్త్రీలు పాటించాలో తదితర విషయాలు తెలియజేశారు.శ్రీ చైతన్య స్కూల్ రీజినల్ ఇన్చార్జి ఎం .లక్ష్మి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ,ప్రతి విద్యార్థి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు.

అనంతరం శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ కె. రాము మాట్లాడుతూ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి నెల సామాజిక విషయాలపై అవగాహన కలిగించాలి అనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఈనెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సేఫ్ ఇండియా లో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని వాహనదారులందరూ



ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నినాదాలు చేస్తూ బ్యాంక్ సెంటర్ నుండి రాజగోపాల్ సెంటర్ వరకు హెల్మెట్ ధరించని సీట్ బెల్ట్ పెట్టుకోనీ వాహనదారులను ఆపి గులాబీలు పంచుతూ వినూత్న రీతిలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత యువకుడు పులి సాగర్ పై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ రాజమండ్రి 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీ మార్గాని భరత్

**దళిత యువకుడ్ని పోలీస్ స్టేషన్లో బంధించి సీఐ దాష్టికం చేయటానికి నిరసిస్తూ ఫిర్యాదు చేశామన్న మాజీ ఎంపీ**

**బాధితుడికి న్యాయం జరగాలని డిమాండ్**

**పులి సాగర్ కు జరిగిన అన్యాయంపై జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామన్న భరత్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





దళిత యువకుడ్ని అక్రమంగా అరెస్టు చేసి నగ్నంగా పోలీస్ స్టేషన్ లాక్ అప్ లో వేయడం అమానుషమని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం దళిత యువకుడిని అక్రమ అరెస్టు చేసి నగ్నంగా లాక్ అప్ లో వేయడంపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పులి సాగర్ అనే యువకుడ్ని అక్రమంగా అరెస్టు చేసి అమానుషంగా ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో నగ్నంగా లాకప్ లో వేసి దళితుల మనోభావాలు హననం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రమ అరెస్టులు అమాయకులపై దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత యువకుడు మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై కేసులు నమోదు చేయకపోతే హైకోర్టును జాతీయ మానవ హక్కుల కమిషన్ కు, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సంఘటన కు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళిత యువకుడి అక్రమ అరెస్టు అమానుష సంఘటనపై నేషనల్ మీడియా దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఈ సంఘటనలో బాధితుడు పులి సాగర్ తనపై జరిగిన అమానుష సంఘటనలు మీడియాకు వివరించారు. సోషల్ మీడియాలో పెట్టిన ఒక సమస్యను దృష్టిలో పెట్టుకొని పోలీసులు తనపై అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్క నగేష్, దాసి వెంకటరావు, కాటం రాజనీకాంత్, సలా సావిత్రి, పోలి విజయలక్ష్మి, గుర్రం గౌతం, మజ్జి అప్పారావు, సంకిస భావనప్రియ, పీత రామకృష్ణ, తిరగాటి దుర్గ, కొమ్మజి దుర్గారావు, రేగుల నాని, అనంతలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా జగ్గంపేటలో అభివృద్ధి కార్యక్రమాలు

### కోట్ల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మాణం పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గెలిచిన ఆరు నెలల కాలంలోనే జగ్గంపేట నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు. జగ్గంపేట టౌన్ లో నిర్మాణం అవుతున్న సిమెంట్ రోడ్లు శుక్రవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించే కుటమి ప్రభుత్వం ఏర్పడిందని జగ్గంపేట నియోజకవర్గం లో నిరంతర ప్రజాసేవకుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన క్షణం నుండి నియోజవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని దానికి నిదర్శనమే ఈరోజు జగ్గంపేటలో కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు శరవేగంగా నిర్మాణం అవుతున్నాయని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కాకినాడ జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నవీన్ కుమార్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం కృష్ణాపురం గ్రామంలో కరణం రాంబాబు అబ్బాయి వివాహ వేడుకకు హాజరై పెండ్లి కుమారుడిని ఆశీర్వదించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ గారు.



ప్రజాభూమి



## భూ సమస్యలు ఏవైనా ఉంటేగ్రామ రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోండి

### రెవిన్యూ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు అందులోని భాగంగా శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది గొల్లపల్లి గ్రామపంచాయతీ లో భూ సమస్యలు,ఏవైనా అవకతవకలు ఉంటే రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం దిశగా రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారని రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు గారు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. భూ సమస్యలు స్థల వివాదాలు తావు లేకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సంస్థలు నిర్వహిస్తున్నాము. రాజంపేట నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ,మండల తహసిల్దార్ వెంకటరమణమ్మ , సర్వేయర్ ఏడి అలాగే డి టి అంజన గౌరీ ,మండల సర్వేయర్ ప్రియాంక ,మండల టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,మండల టిడిపి క్లాస్ వన్ కాంట్రాక్టర్ సీనియర్ నాయకులు ఎస్.వి.రమణ, గొల్లపల్లి సర్పంచ్ దున్నుతుల లక్ష్మీనారాయణ రెడ్డి ,టిడిపి లీడర్ తుమ్మలకుంట ఈశ్వరయ్య ,మాజీ సర్పంచ్ నరసింహులు,టిడిపి లీడర్ లక్ష్మిరెడ్డి మరియు ఐవారయ్య మండలంలో ఉండే రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి పోరుమామిళ్ళ:



పోరుమామిళ్ల పట్టణంలో, ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సమాన హక్కులకై పోరాడి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్వాతంత్ర సమరయోధుడు అంబేద్కర్ అని, ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా ప్రతి రాజకీయ పార్టీ మరియు ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని, ఆయన ఆశయాలు నెరవేర్చినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముజాహిద్, ఆసిఫ్, శీను, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలోని అక్షరధామ హిందూ టెంపుల్ ని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అమెరికా న్యూ జెర్సీ లోని అక్షరధామ హిందూ టెంపుల్ ను . మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి భార్య కుమారుడు సందీప్ రెడ్డి. అమెరికన్ ఫుట్బాల్ ఇండియన్ కెప్టెన్. దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని మన హిందువులు అనేక దేవాలయాలు నిర్మించడం జరిగిందని. అమెరికాలోని అక్షరధామ దేవాలయం అతిపెద్ద దేవాలయం అని రోజు అనేకమంది భక్తులు రావడం జరుగుతుందని. ఇక్కడ ఉన్న భారతీయులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను బాగా పాటిస్తున్నారని ఆయన అన్నారు.

## సర్పంచ్ చిత్తా రవి మప్రకాష్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ళ




పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం వారి చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి పరామర్శించి అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, రాజీవ్ భాష, ఉప సర్పంచ్ రవి చంద్రారెడ్డి, పుల్లారెడ్డి,ఎంపీటీసీ మాహబుబ్ పీరా, మాల కొండయ్య, వార్డు నెంబర్ తులసి సురేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుడి కర్తవ్యం

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్తవ్యమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లి లో స్వర్గీయ అంబేద్కర్ 68వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభ కు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్థంబాల మీద స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే నాలుగు దూలాల మీద భారత రాజ్యాంగ సౌదాన్ని అంబేద్కర్ నిర్మించారు. ఈ సౌధాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుని మీద వుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, వెంకటేష్, మాష్, బాలం సుబ్బ రాయుడు, ఆరుసేర్ల సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం :సిసి రోడ్లు ప్రారంభించిన ఎన్డీఏ కూటమి సభ్యులు

### రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి, వంగిమళ్ళ గ్రామ పంచాయతీలలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన బీజేపీ, జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందంటూ ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి



శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, ఎంపీడీవో యస్.నూర్జహాన్, ఏఈలు నాగూర్ మీరా, ఇర్ఫాన్, సొసైటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, చిన్నమల్లయ్య యాదవ్, వార్డు మెంబర్లు సలీం, రామాంజులు, రఫీ, టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, శంకర్ రెడ్డి, నాగభూషణం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నరేంద్ర, జనసేన నాయకులు గుగ్గిళ్ళ వెంకటేష్, ఛాన్ బాష, సుబ్బరాయుడు, భాషు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ లు రాయవరం రఫీ, వెంకట్రామరాజు, భాస్కర్ రాజు, నేతి రమేష్ బాబు, నందకుమార్ నాయుడు, పెద్దివీడు ఈశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, సిద్దిరాజు, నాగప్పనాయుడు,సాయి, పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిని చంపడం సామాజిక పతనానికి సూచిక

### కొత్త మాధవరం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో కొత్తపల్లి జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఎజాస్ అహ్మద్ విద్యార్థుల చేత హత్యగావించడం సామాజిక పతనావస్థకు సూచిక అని ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలిపారుశుక్రవారం నాడు తీవ్ర నిరసన తెలిపారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూగురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు చేత గురువు హత్యగావించ బడడం చోచనీయమన్నారు. ఎజాస్ అహ్మద్ మరణం ఉపాధ్యాయ లోకానికి తీవ్రంగా కలిసివేసిందన్నారు. అహ్మద్



కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.నేటితరం ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, పిల్లలను కొట్టినా బెత్తంతో దండించినా ప్రభుత్వం ఉపాధ్యాయులను శిక్షించడం మరింత వైవిధ్యంగా తోస్తుందన్నారుగొప్ప విజ్ఞాన సమాజం నిర్మించడం ఒక్క గురువుకు మాత్రమే సాధ్యమవుతుంద న్నారు. గురువు వల్లనే ప్రపంచం మనుగడ సాగిస్తుంద న్నారు.అటువంటి గురు శిష్యుల బంధం నేటి సాంకేతిక కాలంలో తప్పుదోవ పట్టిందన్నారు.దీనికి ప్రధాన బాధ్యులు తల్లిదండ్రులేనని చెప్పారు. గురువు చేతిలో బెత్తం,కవి చేతిలో కలం కాలక్రమేనా అంతరించిపోయిందని ఫలితంగానే సమాజంలో ఇటువంటి దుష్పరిణామాలు చోటు చేసుకున్నా యన్నారు.. ఇకనైనా ప్రభుత్వము తల్లిదండ్రులు మేల్కొని పిల్లలను సరైన దారిలో పెట్టకపోతే సమాజం మరింత దిగజారిపోవడమే కాకుండా మానవ మృగాలు సంచరించి అడవిగా మారిపోక తప్పదన్నారు.ఇప్పటికే సాంకేతికత వల్ల కలగవలసిన మేలు కంటే సమాజంలో జరిగే కీడు ఎక్కువగా కలుగుతుందన్నారు. పిల్లల్లో ఆధ్యాత్మికతను సామాజిక విలువలను ఇతిహాసన ప్రాముఖ్యతను గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి దాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేంపల్లి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు. ఆయన చూపిన బాటలో నిరంతరం ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన



నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాలస్వామి రెడ్డి, జగన్నాథరెడ్డి, ఎల్ బి ఆర్, నామా వేమకుమార్, డక్కా రమేష్, మహమ్మద్ ఇనయతుల్లా, పూల బక్షు, రామచంద్ర, బాల వెంకటరెడ్డి, ఈశ్వరయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి , మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థిక వేత్త, సామాజిక శాస్త్రజ్ఞుడు, చరిత్ర కారుడు, రాజనీతి కోవిదుడుగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ 1 కాంట్రాక్టర్ గురివిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, ఎంపీటీసీ మహబూబ్ పీర్, ముత్యాల ప్రసాదరావు, గంగన్న, బాబు, హసయ్యద్, యువ నాయకులు చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్యలో ఘనంగా మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ళ:



పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ దత్త సాయి జూనియర్ కాలేజ్ లో అభిమానుల మధ్యలో ఘనంగా మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముకులు మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ ప్రసాద్ వారసత్వాన్ని పుచ్చుకొని తన దైన శైలిలో అటు వైద్య రంగం లో, రాజకీయరంగంలోను రానిస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవా చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి మరణాంతరం ఇక్కడే స్థిర పడ్డానని చెప్పారు. ఇప్పుడు నేను ఈ పొదిషన్ లో ఉండడానికి కారణం ఈ చుట్టూ వున్న ప్రజలే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అభిమానుల మధ్యలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆయన సతీమణి డాక్టర్ మృదుల కేక్ కట్ చేసి అభిమానులకు విందు ఏర్పాటు చేయడం జరిగింది. అభిమానులు ఆయనను ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి.బాషా, చెన్ను రాజశేఖర్, టేకురుపేట సర్పంచ్ రమణరెడ్డి, రాయల సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, డాక్టర్ బాల కృష్ణారెడ్డి, డాక్టర్ రమణరెడ్డి, డాక్టర్ జయరాములు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు

### తహసిల్దార్ నజీర్ అహ్మద్



ప్రజాభూమి పులివెందుల టౌన్

ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తాసిల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లెలో కాచివారిపల్లె రైతుల భూ సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకు అధికారులు వెళ్లి సమస్యలను పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో డిటి శివ మోహన్, ఆర్ఐ షేక్షావల్లి, సర్వేయర్ సుబ్బన్న, విఆర్ఓ బాబు,విలేజ్ సర్వేయర్లు శివగంగాధర్,జితేంద్రకుమార్ పాల్గొన్నారు.

**అన్యాక్రాంతమైన ఆలయ భూములను గుర్తించాలి :**

పులివెందుల రెవిన్యూ పరిధిలోని కాచివారిపల్లె భూములకు సంబంధించి అన్యాక్రాంతమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భూములను గుర్తించాలని రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న తహసిల్దార్ నజీర్ అహ్మద్ ను ఈవో వెంకటరమణ కోరారు. తూర్పు ఆంజనేయ స్వామి భూములకు సంబంధించి కొన్ని సర్వేనెంబర్లలో ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారని వాటిని గుర్తించి తమకు అప్ప చెప్పాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలయ భూములను సర్వే చేయాలని తాసిల్దార్ సర్వేయర్ కు ఆదేశించారు.



ప్రజాభూమి



# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని తక్షణమే అరికట్టాలి

## బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ

## శ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ


ప్రజాభూమి, తాడిపత్రి



బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని తక్షణమే అరికట్టాలని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామని శుక్రవారం శ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈనెల 7న ఉదయం 11.30లకు గాంధీ సర్కిల్ నుండి సిబి రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందువుల ఐక్యత వర్ధిల్లాలని, హిందూ సోదరులంతా శాంతి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బంగ్లాదేశ్ లో ముస్లిం మతోన్మాదుల ఆగడాలను అరికట్టి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. బంగ్లాదేశ్ లో స్వామీజీలపై దాడులను ఖండిస్తున్నామని, సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులను ప్రపంచమంతా చూస్తుందని, భారతదేశంలోని హిందువులంతా వారికి అండగా నిలుస్తామన్నారు.

# రైస్ కుక్కర్ షాక్ కొట్టడంతో మహిళ దుర్మరణం

ప్రజాభూమి, తాడిపత్రి:



తాడిపత్రి మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన వరలక్ష్మి(50) విద్యుత్ రైస్ కుక్కర్ షాక్ కొట్టడంతో దుర్మరణం చెందింది. మృతురాలి భర్త ఓబులేస్ యాదవ్ తెలిపిన వివరాల మేరకు శుక్రవారం తెల్లవారుజామున వారి ఇంటిలో రైస్ కుక్కర్ తో అన్నం వండుతుండగా, రైస్ కుక్కర్ మూత సరిగ్గా పడలేదని, రైస్ కుక్కర్ మూత పెడుతుండగా చేతికి విద్యుత్ షాక్ తగలడంతో పడిపోయిందని తెలిపారు. తక్షణమే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మరణించిందని తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# డాక్టర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన సీపీఐ నేతలు

ప్రజాభూమి, తాడిపత్రి:



భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 68వ వర్ధంతిని పునస్కరించుకొని శుక్రవారం సీపీఐ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ), వ్యవసాయ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి తలారి రంగయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డిలు మాట్లాడుతూ డాక్టర్ బీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి, 1956 డిసెంబర్ 6న అమరులైనారని తెలిపారు. భారతదేశంలో ఆంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యని కొనియాడారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాడిపత్రి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నారాయణరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ ఓబులేసు, గోపాలకృష్ణ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజ





ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

కళ్యాణదుర్గం రోడ్ ఇంటల్ కాలేజ్ క్యాంపస్ లో గల శ్రీ గీతం జూనియర్ కళాశాలలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం నిర్వహించడమైనది. కళాశాల చైర్మన్ కే. మనీ నాయర్, కరస్పాండెంట్ కే. మనీషా ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం అయినది. పూజా కార్యక్రమం పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సాయూజ్ నాయర్ ,బేబీ సావన్విక నాయర్ , గురుస్వామి శ్రీకాంత్, నాగేంద్ర స్వామి, లోకేష్ స్వామి, తేజ స్వామి, మనీష్, పని, శివ, కమలాకర్ గౌడ్, ప్రముఖ నాట్యమండలి గురూజీ సంధ్యా మూర్తి, తదితరులు పాల్గొన్నారు. మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తర్వాత అందరికీ భోజన వసతి కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు కళాశాల అధ్యాపకులు ఆఫీస్ స్టాప్స్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన సీపీఐ నేతలు


ప్రజాభూమి, తాడిపత్రి:



భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 68వ వర్ధంతిని పునస్కరించుకొని శుక్రవారం సీపీఐ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ), వ్యవసాయ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి తలారి రంగయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డిలు మాట్లాడుతూ డాక్టర్ బీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి, 1956 డిసెంబర్ 6న అమరులైనారని తెలిపారు. భారతదేశంలో ఆంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యని కొనియాడారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాడిపత్రి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నారాయణరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ ఓబులేసు, గోపాలకృష్ణ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

ప్రజాభూమి, తాడిపత్రి:



అనంతపురము జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రంగయ్య, కేశవరెడ్డిలు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు లేక చాలామంది నిరుపేద ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలు పనుల నిమిత్తం ఆటోలలో వలసలకు పోయి,వస్తున్నప్పుడు అనేక సంఘటనలలో ప్రమాదాలకు గురై చాలామంది మృతి చెందారని, వారి కుటుంబాలు రోడ్డున పడడం జరుగుతున్నదన్నారు. పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన కూలీలు ఉపాధి హామీ పథకం పనులు లేకపోవడంతో, ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం పోయి తిరిగి వస్తున్న సమయంలో దాదాపు 7 మంది కూలీలు రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమన్నారు.గుంతకల్లు మండలం పూలగుట్టపల్లి తాండ, నక్కల దొడ్డి, మునకలపెంట ఇలాంటి అనేక గ్రామాల నుంచి ఉపాధి కోసం వలసలు పోయారని, పోయిన చోట సరైన వసతులు లేకపోవడంతో రోడ్డు పక్కనే నిద్రిస్తున్న పరిస్థితులు మనమందరం చూస్తున్నామని తెలిపారు. స్వంత గ్రామాల్లో ఉపాధి లేక ఎంతో మంది ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల కల్లబొల్లి మాటలు చెబుతూ, కాలయాపన చేస్తూ ప్రకటనలకే పరిమితమై, పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఆచరణలో మాత్రం ఇంతవరకు అనంతపురము కరువు జిల్లాలో ఎక్కడా కూడా ఉపాధి హామీ పనులను ప్రారంభించలేదన్నారు. ఎక్కడ చూసినా ప్రకటనలతో అధికారులు హడావుడి చేస్తున్నారే తప్ప, ఇంతవరకు ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించడం లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఉపాధి హామీ పనులనుచేపట్టి, కూలీలకు ఉపాధి కల్పించాలని కోరుతున్నామన్నారు. జిల్లాలో భూమి సమస్యల పై నిర్వహిస్తున్న గ్రామీణ రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ బంజర భూములను గుర్తించి, భూమిలేని నిరుపేదలకు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు పరచాలన్నారు. భూమిలేని ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలన్నారు.నిరుపేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాలలో నిరుపేదలకు మూడు సెంట్ల స్థలమిచ్చి, పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రామాంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ, నారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, నాయకులు గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఓబులేసు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ధ్యేయం

**-గ్రామస్థాయిలో వీఆర్వోలు బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**-ప్రతి గ్రామంలోనూ సదస్సులు**

**జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్**

ప్రజాభూమి హిందూపురం టౌన్



ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించిందని పేర్కొన్నారు. ఈ సదస్సులను రైతులు, బాధిత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండలంలోని గోళ్లాపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన "మీ భూమి-మీ హక్కు" రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులపై ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన సందేశాన్ని మండల ప్రత్యేక అధికారి సోనీ సహాని చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. శతాబ్దం నాటి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని కలెక్టర్ చెప్పారు. వీఆర్వోలు బాధ్యత లేకుండా పనిచేయడం తోనే భూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. వీఆర్వోలు సక్రమంగా, క్రమశిక్షణతో పని చేస్తే ఎవరికి సమస్యలు ఉండవన్నారు. వీఆర్వోలు నిక్కచ్చిగా పనిచేస్తే భూముల వివరాలు ఎప్పటికప్పుడు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలన్నారు.

భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేస్తామన్నారు. మీ సమస్య పరిష్కరించడం జరిగిందా లేదా మీ సెల్ ఫోన్ కు ఖచ్చితంగా సందేశం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డులు కోట్ల రూపాయల కంటే ఎంతో విలువైనవని కలెక్టర్ చెప్పారు. వాటిని భద్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ రెవెన్యూ అధికారులంతా రెవెన్యూ సదస్సులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. రీ సర్వే, అడంగల్లులో చేర్పులు మార్పులు, సర్వే నంబర్లు తప్పుగా వేయడం, ఆర్ఎస్ఆర్ రికార్డులు, భూమి కొనుగోలు, విక్రయాల తదుపరి పేర్ల మార్పిడి, ఆక్రమణలు, నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన వాటి వివరాలు తెలుసుకోవడానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 56 సర్వీసులు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. రెవిన్యూ యంత్రాంగమంతా గ్రామ ప్రజల వద్దకే వస్తుందని, రికార్డులన్నీ అందుబాటులో ఉంచుతారని వివరించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ వినతిపత్రాల ద్వారా రికార్డులలో పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. సదస్సుల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# సిరివరం ప్రథమ పౌరురాలు ఇంటికి తాళం


**ఆడబిడ్డలన్న కనికరం లేని మామ, అత్తలు.**

**ఉమ్మడి ఆస్తిలో భాగం కోసం పోరాటం చేస్తా.**

**తనకు తన బిడ్డలకు ఆత్మహత్యే శరణ్యం.**

**సర్పంచ్ నేత్రావతి.**

ప్రజాభూమి, లేపాక్షి:



మరుగుదొడ్డికి కూడా తాళం వేసిన మామ



తాళం వేసిన ఇంటి ముందు ఆవేదనవ్యక్తం చేస్తున్న సర్పంచ్ కుటుంబం.

సభ్య సమాజం తలదించుకునే విధంగా నేటి ఆధునిక సమాజంలో కూడా ఆడ పడుచులకు అన్యాయమే జరుగుతుంది. సభ్య సమాజంలో శారీరకంగా పలువురు ఆడపిల్లలకు అన్యాయం జరుగుతుంటే, మండల పరిధిలోని పంచాయితీ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ నేత్రావతి కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని ఆమెతోపాటు ఆమె ఇద్దరు ఆడబిడ్డలు కన్నీటిపర్యంతమ య్యారు. ఇది అన్యాయం అని తెలిసినా సర్పంచ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం శోచనీయమని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.... మండల పరిధిలోని సిరివరం గ్రామ సర్పంచ్ నేత్రావతి, ఆమె ఇద్దరు బిడ్డలను ఆమె మామ జయన్న నిర్దాక్షిణ్యంగా ఇంటికి తాళం వేసి వారిని బయటికి గెంటివేశారు. గత నాలుగు రోజులుగా నేత్రావతి తన బిడ్డలతో కలిసి మరో చిన్న గదిలో నివాసం ఉంటుంది, శుక్రవారం సర్పంచ్ నేత్రావతి పలువురు విలేకరులతో మాట్లాడుతూ, తన భర్త శ్రీనివాసులు ఈ సంవత్సరం మార్చి రెండవ తేదీన జరిగిన ప్రమాదంలో మృతి చెందారన్నారు. తన భర్త చనిపోయిన మరుసటి రోజు నుండి తమ మామ జయన్న, అత్త చెన్నమ్మ, బావ వెంకటేశులు, అక్క లక్ష్మమ్మ, మరిది లోకేష్ లు తనను శారీరకంగా ,మానసికంగా పలు ఇబ్బందులకు గురి చేశారన్నారు. తమది ఉమ్మడి కుటుంబం అన్నారు. ఆ కుటుంబానికి తన భర్త శ్రీనివాసులు రెండవ సంతాన మన్నారు. తమ కుటుంబాన్ని తమ అత్తమామలు ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న ఇంటికి పంపి వేయడం జరిగిందన్నారు. తాము అత్తమామల నుండి వేరుగా వచ్చినా వ్యవసాయం మాత్రం కలిసే చేస్తున్నామన్నారు. తన భర్త మరణానంతరం ఇల్లు గడవడం కష్టంగా ఉందని తమకు పంటల్లో భాగం ఇవ్వాలని సర్పంచ్ నేత్రావతి మామతో చెప్పడం జరిగిందన్నారు. మీకు మాకు సంబంధం లేదుఆస్తి ఇవ్వను. డబ్బు ఇవ్వను అని తనను మా కుటుంబ సభ్యులు వేధించడం ప్రారంభించా రన్నారు. అలాంటి సమయంలో తాను పోలీసులను ఆశ్రయించినా తనకు న్యాయం జరగలేదని నేత్రావతి ఆవేదన వ్యక్తం చేశారు.తమ మామ పేరు మీద ఉన్న ఆస్తుల్లో తన భర్తకు ఎందుకు భాగం ఇవ్వకూడదని తాము అడగడం జరిగిందన్నారు. ఇలాంటి సందర్భాల్లో తనపై అత్తమామలు ,బావ ,అక్కలు,మరిది లోకేష్ తనపై దాడులు చేయడం జరిగిందన్నారు. గత గురువారం తనపై అత్త,మామలు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఏం జరిగిందో ఏమో కానీ తమ అత్త మామలు నన్ను ఇద్దరు ఆడబిడ్డలను బలవంతంగా ఇంటి నుండి గెంటివేసి తాళం వేయడం జరిగింద న్నారు. చివరకు తాము బట్టలు తీసుకుంటా మన్నా వినకుండా మమ్మలను బయటకు తోసి వేయడం పట్ల పలు అవమానాలకు గురయ్యామన్నారు. కట్టుబట్టలతో తాము బయటకు వచ్చామన్నారు. చివరకు మరుగు దొడ్డికి కూడా తాళం వేసి తమను అవమానపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. తన భర్త ఆస్తికోసం న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం కుటుంబం జరుగుబాటు కూడా కష్టతరమైందన్నారు. ఇదే కొనసాగితే తమకు తమ బిడ్డలకు ఆత్మహత్య శరణ్యమని సర్పంచ్ నేత్రావతి కన్నీటి పర్యంతమ య్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తనకు న్యాయం చేయాలని సర్పంచ్ నేత్రావతి వేడుకొన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మనకు న్యాయం చేయాలని కన్నీటిపర్యంతమయ్యారు.

## సమస్యలపై చర్చించే వేదికగా తల్లిదండ్రుల సమావేశం ఉండాలి...

## ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. అయితే ఈ సమావేశం పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, విద్యార్థులు విద్యాపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా ఉండాలని కోరారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి బాబావాలి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామన్నారు. అదే విధంగా ఇలాంటి సమావేశాలు అధికారులు, ప్రభుత్వ పెద్దల ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చించే వేదికలుగా ఉండాలని తెలిపారు. దీనితో పాటుగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.117 పూర్తి స్థాయిలో రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో లో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677